





తిరుపతి రైల్వేస్టేషన్ వద్ద గాంధీ వేషధారికి జెండాను అందజేస్తున్న చిన్నారి



జాతీయ పతాకంతో విద్యార్థినుల విన్యాసం



టీటీడీ నిర్వహించిన వేడుకల్లో అలరించిన ఎన్‌సీసీ విద్యార్థిని గుర్రపుస్వారీ

కుల, మత, పార్టీలకు అతీతంగా

ప్రజాభివృద్ధే ధ్యేయం!

● అధికార యంత్రాంగానికి మంత్రి ఆనం పిలుపు

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.అన్ని ప్రభుత్వ శాఖలూ సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి 100 రోజుల మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం తిరుపతిలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జిల్లా ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పగ, ప్రతీకారాలు, శతృత్వం అనేది లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాల్సి వుందన్నారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు.ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తామని, ఈ ఏడాది 555 ఎకరాల్లో మల్బరీ సాగును లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రానున్న వంద రోజుల్లో జిల్లాలో 7687 పక్కా ఇళ్ళు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.తెలుగుగంగ పథకం కింద జిల్లాలో కొత్తగా 19,299 ఎకరాల ఆయకట్టు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో మొత్తం మూడు జాతీయ రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కాలూరు క్రాస్ నుంచీ రేణిగుంట వరకూ సిక్స్ లేన్ తిరుపతి బైపాస్ రోడ్డు, రేణిగుంట నుంచీ చెన్నైకి ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులు త్వరలో మొదలవుతాయన్నారు.జిల్లాలో తమ శాఖ పరిధిలో వున్న1023 దేవాలయాల అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో కృష్ణపట్నం ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో భాగంగా చిల్లకూరు, కోట మండలాల్లోని 2500 ఎకరాల్లో రూ. 1147 కోట్లతో ప్రపంచ ప్రామాణిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. ఇక్కడ రూ. 8 వేల కోట్ల పెట్టుబడులతో సుమారు 50 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశముందన్నారు. వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలోని తొట్టంబేడు, బీఎన్ కండ్రిగ మండలాల్లో 2627 ఎకరాల్లో రూ. 423 కోట్లతో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నామని, తద్వారా రూ. 19,700 కోట్ల పెట్టుబడులతో 42 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశముందన్నారు.అనంతరం పోలీసు బలగాల నుంచీ మంత్రి గౌరవ వందనం స్వీకరించారు.వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీసు జాగిలాల విన్యాసాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కలెక్టర్ నంజామల వెంకటేశ్వర్, జేసీ శుభమ్ బన్సాల్, ఎస్పీ సుబ్బరాయుడు, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నానీ, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, బల్లి కళ్యాణ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, జనసేన జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

392మందికి ప్రశంసా పత్రాలు

విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 392మంది అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.పోలీసు శాఖలో 2022వ సంవత్సరానికి సంబంధించి రాష్ట్రస్థాయి సేవాపతకాలు అందజేశారు. 4869 స్వయం సహాయక సంఘాల్లోని 35,244 మంది సభ్యులకు రూ.250 కోట్ల రుణాల చెక్కును అందించారు. అభివృద్ధి, సంక్షేమ ప్రగతిని తెలిపేలా వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాల ప్రదర్శనలో తిరుపతి కార్పొరేషన్,వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ మొదటి మూడు బహుమతులందుకున్నాయి.

మంత్రి ఆనం జెండా వందనం →





గౌరవ వందనం అందుకుంటున్న టీటీడీ ఈవో శ్యామలరావు

టీటీడీ ఆధ్వర్యంలో ....

తిరుపతి(కపిలతీర్థం), ఆగస్టు 15 : తిరుపతిలో టీటీడీ పరిపాలనా భవనంలోని పెరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర దిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.టీటీడీ ఈవో శ్యామలరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.అశ్వాల, జాగిలాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఉత్తమ సేవలందించిన 36 మంది అధికారులకు, 251మంది ఉద్యోగులకు, ఏడుగురు ఎస్వీబీసీ ఉద్యోగులకు 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్‌తో పాటు ప్రశంసా పత్రాలను ఈవో అందజేశారు.టెన్త్‌లో, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల పిల్లలకు నగదు బహుమతులను అందజేశారు.



అలరించిన నృత్యప్రదర్శన

సీఐఎస్ఎఫ్ దళాల గౌరవ వందనం అందుకుంటున్న సోమనాథ్



షార్‌లో జెండా ఆవిష్కరించిన ఇస్రో చైర్మన్

సూళ్లూరుపేట, ఆగస్టు 15 : శ్రీహరికోటలో వున్న షార్‌లోని అంతరిక్ష కేంద్రీయ పాఠశాల మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ పాల్గొన్నారు.జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాకెట్ ప్రయోగాల సక్సెస్ వెనుక షార్ శాస్త్రవేత్తల, ఉద్యోగుల నిరంతర శ్రమ వుందన్నారు.గత ఏడాది ఆగస్టు 23న చంద్రునిపై విజయవంతంగా అడుగుపెట్టడం వెనుక ప్రతి ఉద్యోగి కృషీ ఉందంటూ సెల్యూట్ చేశారు. అనంతరం సీఐఎస్ఎఫ్ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసుల రెడ్డి, గ్రూపు డైరెక్టర్ గోపీకృష్ణ, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సంజీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పైన వరిపొట్టు... కిందివైపు ఇసుక

- దర్జాగా రవాణాకు సిద్ధమైన టర్బో లారీలు
- సెబ్ అధికారుల తనిఖీలో వెల్లడి
- జేసీబీ సహా రెండు టర్బో లారీల సీజ్
- అక్షరసత్యమైన ఆంధ్రజ్యోతి కథనం



సెబ్ అధికారులు సీజ్ చేసిన ఇసుక లారీ, జేసీబీ

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కిందివైపు ఇసుక నింపుకుని, పై భాగంలో వరిపొట్టు పరిచి టార్పాలిన్ కవర్ చేసి దర్జాగా అక్రమ రవాణాకు సిద్ధమైన 18 టైర్ల హెవీ లోడ్ లారీలు రెండు గురువారం రాత్రి అధికారులకు పట్టుబడ్డాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో భారీ ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని బుధవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే.ఇందులో వెల్లడించిన విధంగానే తొట్టంబేడు మండలం జ్ఞానమ్మ కండ్రిగ వద్ద ఇటుక బట్టీల తయారీ కేంద్ర ఆవరణలో రెండు టర్బో లారీలు బయల్దేరేందుకు సిద్ధంగా వుండగా గురువారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో శ్రీకాళహస్తి సెబ్ సీఐ దశరథరామిరెడ్డి, ఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి సిబ్బందితో కలసి దాడి చేశారు. వారి తనిఖీల్లో లారీల్లో పై భాగంలో వరిపొట్టు పరిచివుండగా కిందివైపు ఇసుక నింపి వున్నట్టు గుర్తించారు. రెండు లారీల్లో 50 టన్నులకు పైగా ఇసుక లోడ్ చేసి వుంది. అక్కడే ఇసుక లోడ్ చేసేందుకు వినియోగించిన జేసీబీతో పాటు ఆ లారీలను సీజ్ చేసిన సెబ్ అధికారులు వాటిని శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. సెబ్ ఎస్ఐ వేణుగోపాల్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు లారీల యజమానులు దినేష్, రాజేశ్, జేసీబీ యజమాని వెంకటేష్‌లపై కేసు నమోదు చేశారు.

పోలీస్ స్టేషన్ ఎదుటే ఇసుక అక్రమ డంప్

శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుకు ఆవల వైపే ఇసుక అక్రమ డంప్ వుండడం గమనార్హం. రోడ్డు దాటితే 50 మీటర్ల దూరంలో వున్న డంప్ గానీ, అక్కడికి లారీలు పెద్ద సంఖ్యలో వచ్చి వెళుతుండడం గానీ పోలీసులు ఇంతవరకూ గుర్తించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఆంధ్రజ్యోతి కథనంలో జ్ఞానమ్మ కండ్రిగ వద్ద ఇటుకల బట్టీ తయారీ కేంద్ర ఆవరణలో ఇసుక అక్రమ డంప్ ఏర్పాటు చేశారని పేర్కొన్న సంగతి తెలిసిందే. అక్కడ లారీల్లోకి ఇసుక నింపుకుని పై భాగంలో వరిపొట్టు పరిచి చెన్నైకి తరలిస్తున్నారని వెల్లడించింది అక్షరాలా వాస్తవమని గురువారం పట్టుబడిన లారీలు నిరూపిస్తున్నాయి. కాగా గురువారం సెబ్ అధికారులు పట్టుకున్న లారీలు ఏపీ రిజిస్ట్రేషన్ కలిగివున్నప్పటికీ వాటిని తమిళనాడువాసులు ఆపరేట్ చేస్తున్నట్టు తెలిసింది. స్థానికంగా పెద్ద సంఖ్యలో టిప్పర్లు, హెవీ లోడ్ లారీలను ఇసుక అక్రమ రవాణాలో వినియోగిస్తున్నప్పటికీ వాటిని వదిలిపెట్టి తమిళనాడువాసులకు చెందిన రెండు లారీలను సీజ్ చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆంధ్రజ్యోతి కథనంతో బుధవారం ఉదయం నుంచీ ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నిలిచిపోయినప్పటికీ ఇకమీదట పగలు కాకుండా రాత్రిళ్ళు కార్యకలాపాలు సాగించేందుకు ఇసుక స్మగ్లర్లు ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు సమాచారం. పోలీసు, రెవిన్యూ, మైన్స్, సెబ్ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకుని పూర్తిస్థాయిలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అవసరముంది.

పలువురు సీఐల బదిలీ

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 15: జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ డీఐజీ షామోషి ఉత్తర్వులు జారీ చేరు.శ్రీసిటీలో పనిచేస్తున్న భాస్కర్‌ను నగరి రూరల్ స్టేషన్‌కు, అక్కడ పనిచేస్తున్న సుబ్బురామిరెడ్డిని వీఆర్‌కు, తిరుపతి సీఐడీలో పనిచేస్తున్న రవినాయక్‌ను శ్రీకాళహస్తి రూరల్‌కు, అక్కడ పనిచేస్తున్న అజయ్‌కుమార్‌ను వీఆర్‌కు, వీఆర్‌లో వున్న ఈశ్వర్‌ను తిరుపతి పీసీఆర్‌కు, ఇంటెలిజెన్సు విభాగంలో వున్న హరిప్రసాద్‌ను ట్రాఫిక్‌కు, తిరుమల ట్రాఫిక్ పీఎస్‌లో వున్న శ్రీరాములును వీఆర్‌కు పంపారు. కడప తాలూకాలో పనిచేస్తున్న తిమ్మయ్యను బీఎన్‌కండ్రిగకు, తిరుపతి రెడ్ శాండిల్ టాస్క్‌ఫోర్సులో పనిచేస్తున్న శ్రీనివాసులును పుంగనూరుకు,తిరుపతి సీఐడీలో పనిచేస్తున్న రాంకిషోర్‌ను అలిపిరికి, అక్కడ పనిచేస్తున్న రామారావును వీఆర్‌కు, అన్నమయ్య జిల్లాలో రెడ్ శాండిల్‌లో పనిచేస్తున్న షాదిక్ ఆలీని తిరుపతి రూరల్‌కు అక్కడ పనిచేస్తున్న తమీమ్ అహ్మద్‌ను వీఆర్‌కు, అనంతపురం మహిళా స్టేషన్‌లో పనిచేస్తున్న సంజీవ్‌కుమార్‌ను తిరుపతి ట్రాఫిక్‌కు బదిలీ చేశారు.

డాక్టర్ల రక్షణకు కఠిన చట్టాలను అమలుచేస్తాం

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



తిరుపతి(వైద్యం), ఆగస్టు 15: కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కళాశాలలో జరిగిన జూనియర్ డాక్టరు హత్యాచారం బాధాకరమని, ఇటువంటి ఘటనలు ఎక్కడా జరగకుండా చర్యలు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.జూనియర్ డాక్టరుపై హత్యాచారానికి నిరసనగా స్విమ్స్‌లోని ఆర్‌డీఎస్‌ఏ(రెసిడెంట్ డాక్టర్ల స్టూడెంట్ అసోసియేషన్) డాక్టర్లు రెండు రోజులుగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే వారు గురువారం స్విమ్స్ అత్యవసర విభాగం ముందు వైద్యులకు రక్షణ చర్యలు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి స్విమ్స్‌కు చేరుకొని వారితో మాట్లాడారు. డాక్టర్ల రక్షణకు గతంలో తీసుకువచ్చిన చట్టాలను కఠినంగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు.అంత వరకు ఓపికతో ఉండి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డాక్టర్లు వారి విధులను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మె ల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్, డీఎంహెచ్‌వో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



ముక్కంటి సేవలో మహేష్ కుటుంబం

శ్రీకాళహస్తి, ఆగస్టు 15 : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ప్రముఖ సినీ హీరో మహేష్‌బాబు సతీమణి నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితార దర్శించుకున్నారు. అనంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీవారి సేవలో మహేష్‌బాబు కుటుంబం



తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సినీహీరో మహేష్‌బాబు కుటుంబ సభ్యులు గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. బుధవారం రాత్రి కాలినడకన తిరుమలకు వచ్చిన మహేష్‌బాబు సతీమణి నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితార తిరుమలలోనే బస చేసి గురువారం వేకువజామున ఆలయంలో జరిగిన సుప్రభాత సేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు ఆశీర్వదించగా, అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు.

స్వామికి అప్పుడప్పుడూ ధన్యవాదాలు చెప్పాలి



● నటుడు రాజేంద్రప్రసాద్

తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 'మనజీవితంలో ఏది జరిగినా కారణం స్వామే. అప్పుడప్పుడు స్వామికి ధన్యవాదాలు చెప్పుండాలి. అది మనందరి బాధ్యత' అని ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. తిరుమల శ్రీవారిని గురువారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. తన 47 ఏళ్ల సినిమా జీవితంలో అనేక రకాల పాత్రలలో నటిస్తూ 'కల్కి' వరకు వచ్చానన్నారు. తాజాగా మరో వేషధారణలో నటిస్తున్నానని, ఆ గెటప్‌తోనే స్వామి ఆశీస్సుల కోసం తిరుమలకు వచ్చినట్టు తెలిపారు. కష్టపడకుండా వచ్చిన దాన్ని తింటే అరగదన్నారు. ప్రస్తుతం రవితేజ, నితిన్ చిత్రాల్లో నటిస్తున్నానని, అలాగే శ్రీవారిపై తీస్తున్న 'హరికథ' అనే చిత్రంలోనూ నటిస్తున్నానన్నారు.

వెంకన్న సేవలో ఇస్రో శాస్త్రవేత్తలు

● ఎస్ఎస్ఎల్వీ-డీ3 నమూనాకు ప్రత్యేక పూజలు



ఆలయం ముందు ఇస్రో అధికారుల బృందం

తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని గురువారం ఇస్రో శాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. శ్రీహరికోటలోని షార్ వేదికగా ప్రయోగించే ఎస్ఎస్ఎల్వీ-డీ3 నమూనాతో తిరుమలకు చేరుకున్న ఇస్రో డైరెక్టర్ ఏకే పాత్ర ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు, అధికారులు ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోనికి వెళ్లారు. నమూనాను శ్రీవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం వారికి వేదపండితులు ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. ప్రతి ప్రయోగానికి ముందుకు ఇస్రో అధికారులు నమూనాతో శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఎస్ఎస్ఎల్వీ-డీ3ని శుక్రవారం ఉదయం షార్ నుంచి నింగిలోకి పంపనున్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.5.26 కోట్లు

తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.5.26 కోట్లు లభించింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ బుధవారం లెక్కించి, బుధవారం ఉదయం ప్రకటించింది. మంగళవారం 73,246 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 28,133 మంది తలనీలాలు సమర్పించారు.

చెత్తను వెంటనే తొలగించాలి



పాకాల భారతంమిట్ట మూడవ వీధిలో పేరుకుపోయిన చెత్త

పాకాల, ఆగస్టు 15: స్థానిక భారతంమిట్ట మూడవ వీధిలో పేరుకుపోయిన చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. చెత్తకుప్పలతో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, చెత్త నుంచి వెలువడే దుర్గంధానికి ఈప్రాంతంలో వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని, వెంటనే సంబంధిత అధికారులు చెత్తకుప్పలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.

వైభవంగా ధ్వజారోహణం



రామచంద్రాపురం, ఆగస్టు 15: ఎన్ఆర్ కమ్మపల్లి మహాభారత ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. మూలమూర్తులకు తిరుమంజనం నిర్వహించి, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. మధ్యాహ్నం భగవతారిణి సీతామహాలక్ష్మి వ్యాసజననం హరికథ వినిపించింది. సాయంత్రం మేళతాళాల నడుమ ఉత్సవమూర్తుల ఊరేగింపు జరిగింది. ఆలయ ధర్మకర్త రమేష్‌బాబు, గ్రామ పెద్ద హేమంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జూడాపై హత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

పాకాల, ఆగస్టు 15: కోలకత్తాలోని ఆర్జీకార్ వైద్య కళాశాల ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పాకాల జడ్పీటీసీ, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యురాలు నంగా పద్మజరెడ్డి డిమాండు చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని కోరారు.

తిరుచానూరు ఆలయంలో నేడు వరలక్ష్మివ్రతం

● సుమారు వెయ్యిమందికి పాల్గొనే అవకాశం



ముస్తాబైన ఆస్థాన మండపం

తిరుచానూరు, ఆగస్టు 15: శ్రీవారి పట్టపురాణి పద్మావతీ దేవి కొలువైన తిరుచానూరులో శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించడానికి టీటీడీ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఆలయ సమీపంలోని ఆస్థాన మండపం వేదికగా ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా అమ్మవారి ఉత్సవ మూర్తిని కొలువు దీర్చి అర్చకులు వ్రతం నిర్వహించనున్నారు.వ్రతంలో సుమారు వెయ్యిమంది గృహస్థులు పాల్గొంటారని టీటీడీ డిప్యూటీ ఈవో గోవిందరాజన్ తెలిపారు.భక్తులు సాంప్రదాయవస్త్రాలు ధరించి వ్రతంలో పాల్గొనాలని టీటీడీ సూచించింది. వ్రతాన్ని పురస్కరించుకుని ఆలయంలో శుక్రవారం అభిషేకానంతరం పూజ వీఐపీ బ్రేక్, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం రద్దు చేశారు.సాయంత్రం మహాలక్ష్మి అలంకరణలో పద్మావతి దేవి స్వర్ణరథంపై కొలువుదీరి 6 నుంచి 7గంటల మధ్య తిరుమాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు.

మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య ఫలాలు

● ఎమ్మెల్యే పులివర్తి నాని



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుచానూరు, ఆగస్టు 15: తిరుపతి రూరల్ మండలంలో రఘునాథ్‌రిసార్ట్స్‌లో టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పులివర్తి నాని జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఎందరో మహనీయుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, అమిలినేని మధు, మధుశేఖర్, కిషోర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, సాయి రాయల్, సుధ, వాణి గౌడ్, హరేరామ్, వాసు తదితరులు పాల్గొన్నారు. తిరుమలనగర్‌కు చెందిన రంగయ్య అమరావతి నిర్మాణానికి రూ.25వేలు, అన్న క్యాంటీన్‌కు రూ.10వేలు మొత్తం రూ.35వేలు విరాళంగా ఎమ్మెల్యే నానికి అందజేశారు. తిరుచానూరు పోలీస్‌స్టేషన్ వద్ద జరిగిన వేడుకల్లో సీఐ సునీల్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. శిల్పారామంలో ఏవో ఖాదరవలి, తిరుచానూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌రాజు, ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, వార్డు మెంబర్లు మునేంద్రరాయల్, చంద్రశేఖర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తిరుచానూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎస్సీ కమిషన్ సభ్యులు ఆనంద్‌ప్రకాష్ పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మురళి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. వారికి ఏవో ఖాదరవలి ప్రశంసాపత్రాలను అందజేశారు.



పంచాయతీ కార్యాలయంలో జెండా వందనం స్వీకరిస్తున్న తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి

అమ్మవారిసేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



తిరుచానూరు, ఆగస్టు 15: తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారిని గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిట్టల్ దర్శించుకున్నారు. వేదపండితులు ఆయనను అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అమ్మవారికి కానుకగా బంగారు తండ్లు

తిరుచానూరు పద్మావతి అమ్మవారికి చెన్నైకు చెందిన ఓ భక్తుడు గురువారం బంగారు పూత పూసిన రెండు తండ్లను కానుకగా అందజేశారు. అమ్మవారి వాహనసేవలకు వినియోగించేందుకు వీలుగా భక్తుడు గిరిధరన్ రూ.12.18లక్షలు వ్యయంతో బంగారు తాపడంతో తయారు చేసిన తండ్లను ఆలయ అధికారులకు అందజేశారు. వారికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఏవో రమేష్, సూపరింటెండెంట్లు మధు, కేపీ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సుభాస్కర్‌నాయుడు, గణేష్, అర్చకులు బాబుస్వామి పాల్గొన్నారు.



ఆలయ అధికారులకు బంగారు తండ్లు అందజేస్తున్న గిరిధరన్

సూళ్లూరుపేట రోడ్డుకు మరమ్మతులు





రోడ్డుకు ఇరువైపులా గుంతలకు తోలిన మట్టి - రోడ్డులో గుంతలపై వేసిన తారు

● అమల్లోకి పవన్ కల్యాణ్ ఆదేశాలు

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 15: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో సూళ్లూరుపేట రోడ్డుకు మరమ్మతులను బుధవారం నుంచి చేపట్టారు.ఈ నెల 13న షార్‌లో పర్యటించినప్పుడు బీఎన్‌కండ్రిగ నుంచి సూళ్లూరుపేటకు వచ్చే రోడ్డు గుంతలమయమై అధ్వానంగా ఉందని అధికారులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు.స్పందించిన ఆయన వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. దీంతో బీఎన్‌కండ్రిగ నుంచి సూళ్లూరుపేట మండలం పెరిటిపాడు వరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన గుంతలకు మట్టి తోలి రోలింగ్ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్డును విస్తరించాలి

బీఎన్‌కండ్రిగ నుంచి సూళ్లూరుపేట వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనుల కోసం గత వైసీపీ ప్రభుత్వంలో రూ.12కోట్లు మంజూరు చేశారు.ఈ పనులకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 2021 ఆగస్టు 8న బీఎన్‌కండ్రిగ మార్కెట్ యార్డు దగ్గర ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అయితే పనులు కల్వర్టు నిర్మాణాలతో ఆగిపోయాయి.సూళ్లూరుపేట బైపాస్ నుంచి పెరిడిపాడు వరకు 9 కిలోమీటర్ల రోడ్డు పనులు మాత్రం పూర్తి చేశారు.దీంతో బీఎన్‌కండ్రిగ నుంచి సింగిల్ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. తడ, సూళ్లూరుపేట పరిసరాల్లో వున్న పరిశ్రమల కార్మికులతో పాటు రైలు మార్గంలో సూళ్లూరుపేట నుంచి చెన్నై, విజయవాడలకు వెళ్లే ప్రయాణికులు అధిక సంఖ్యలో ఈ రహదారి నుంచే వెళుతుంటారు.సింగిల్ రోడ్డు కావడానికి తోడు ఇరువైపులా గుంతలు వాహనదారులకు ప్రాణసంకటంగా మారాయి.రహదారి పక్కకు దిగితే గోతిలో పడడం ,దిగకుండా రహదారి అంచులో వెళితే ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వమైనా ఈ రోడ్డును విస్తరించాలని కోరుతున్నారు.

భక్తులకు మధురానుభూతి కలిగించడమే మన కర్తవ్యం

- ఉద్యోగులకు టీటీడీ అదనపు ఈవో పిలుపు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు ఎన్నో త్యాగాలు చేసిన జాతీయ నాయకులను టీటీడీ ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని తిరుమలకు వచ్చే భక్తుల మనసులో మధురానుభూతిని మిగిల్చే విధంగా విధులు నిర్వహించడమే మన కర్తవ్యమని అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రోజుకు 85 వేల మంది భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పిస్తున్నామని, టీటీడీ ఉద్యోగులు నాణ్యమైన అన్నప్రసాదాలు అందించడంతో పాటు క్యూలైన్‌లు, ఇతర ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచడంలో 24 గంటలూ ఉత్తమ సేవలందిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించి, ప్రపంచవ్యాప్తంగా టీటీడీ ఖ్యాతిని పెంపొందించే విధంగా వివిధ ఆధ్యాత్మిక సంస్థలకు ఆదర్శప్రాయంగా నిలిచేవిధంగా బాధ్యతలు నిర్వహించాలని ఆయన అన్నారు. టీటీడీకి, భక్తులకు విశేష సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులకు, టీటీడీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు చేరవేస్తున్న మీడియా ప్రతినిధులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ2 సత్యనారాయణ, డిప్యూటీఈవోలు భాస్కర్, వెంకటయ్య, ఆశాజ్యోతి, వీజీవోలు సురేంద్ర, ఎన్‌టీవీ రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో...

తిరుమలలోని ఎస్వీ ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ఇన్‌చార్జ్ రంగలక్ష్మీ, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు స్వాతంత్ర్య దిన వేడుకగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు. పోలీస్‌స్టేషన్లు, ఫైర్‌స్టేషన్, బీఎస్ఎన్ఎల్, పోస్టాఫీస్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు.


20 విద్యుత్ మోటార్ల వైర్ల చోరీ



వైర్లు చోరీకి గురైన మోటారు

రామచంద్రాపురం, ఆగస్టు 15: కుప్పంబాదూరు పొలాల్లో 20మంది రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్ల వైర్లు బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి తీసుకెళ్లారు. రాగి కోసం వైర్లను కత్తిరించడం వలన ఒక్కో బావి నుంచి మోటారును బయటకు తీయడంవలన రూ.3 నుంచి రూ.4వేలు వరకు ఖర్చు అవుతుందని రైతులు వాపోయారు.

సీఎంను కలిసిన రాజుయాదవ్



సీఎంకు వినతిపత్రాన్ని అందజేస్తున్న రాజుయాదవ్

తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తిరుమల టీడీపీ అధ్యక్షుడు రాజుయాదవ్ గురువారం విజయవాడలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను కలిశారు. కుటుంబ సమేతంగా సీఎంను, మంత్రిని కలిసి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమలలో నెలకొన్న పలు సమస్యలపై రాజుయాదవ్ సీఎంకు విన్నతి పత్రాన్ని అందజేసి చర్చించారు.

ప్రతిభకు ప్రశంస



పెంచలకిషోర్(డీఆర్వో)- నిషాంత్ రెడ్డి(ఆర్డీవో) - రామ్మోహన్, చంద్రశేఖర నాయుడు (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు)- జయరాజ్ (సర్వే అధికారి)- రాజారఘువీర్ (డీఎస్‌వో)- సుశీలాదేవి (డీపీవో) - శేఖర్ (డీఈవో) - గీతారాణి (పట్టుపరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు)- లక్ష్మి (సహకార శాఖాధికారి) - నాగరాజు (మత్స్యశాఖాధికారి) - ప్రభావతి (డీఆర్‌డీఏ పీడీ)



రాధమ్మ (మెప్మా పీడీ) | చరణ్ (సహాయ ఆడిట్ అధికారి) | చెన్నయ్య (సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్) | ప్రసాదరావు (వ్యవసాయశాఖ అధికారి) | మధుసూదనరావు (ఆర్అండ్‌బీ ఇంజనీరు) | లక్ష్మీకర రెడ్డి (ట్రెజరీ అధికారి) | రవికుమార్ (పశు సంవర్ధక శాఖ డైరెక్టర్) | మురళీకృష్ణ (సీఈవో సెట్విన్) | బాలకొండయ్య (సమాచార శాఖ డీడీ)



సురేంద్రనాయుడు (ఎస్పీడీసీఎల్ ఎస్ఈ) | చెంగల్‌రెడ్డి (డీపీటీవో) | శ్రీనివాసరావు (డ్వామా పీడీ) | జానకిరాం (ఎక్సైజ్ సూపరింటెండెంట్) | రామయ్య (ఫైర్ ఆఫీసర్) | రమణప్రసాద్ (టూరిజం శాఖ ఆర్డీ) | రూపేంద్ర నాథరెడ్డి (టూరిజం అధికారి) | సయ్యద్ సాహెబ్ (డీఎస్‌డీవో) | ఆదినారాయణ (డీటీవో)



తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి


అశ్వంపై ఎన్‌సీసీ కేడెట్ ప్రదర్శన


జెండా వందనం చేస్తున్న టీటీడీ అధికారులు


జాగిలం విన్యాసం

శ్రీవారి భక్తులు ఇబ్బంది పడకూడదు

● టీటీడీ ఈవో శ్యామలరావు

తిరుపతి(కపిలతీర్థం), ఆగస్టు 15: శ్రీవారి దర్శనం కోసం ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే భక్తులు ఎక్కడా ఇబ్బంది పడకుండా సేవలందించాలని ఉద్యోగులకు టీటీడీ ఈవో శ్యామలరావు సూచించారు. టీటీడీ పరిపాలన భవనంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. జాతీయ నాయకులు అందించిన స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలన్నారు. ఈ ఏడాది అక్టోబరు 4 నుంచి 12 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. తిరుమలలో తాగునీరు, అన్నప్రసాదాలు, ముడిసరుకులను ఎప్పటికప్పుడు పరీక్షించేందుకు ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ ఆధ్వర్యంలో అత్యాధునిక ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దళారులను పూర్తిగా నివారించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎస్‌ఎస్‌డీ టోకెన్లు ప్రస్తుతం 1.59 లక్షలు ఇస్తున్నారని వీటిని మరికొంత పెంచడంపైనా కృషి చేస్తామన్నారు. 2025కిగాను 33 లక్షల టీటీడీ క్యాలెండర్లు, డైరీలు ముద్రిస్తున్నామని వివరించారు. తిరుపతిలోని టీటీడీ ఆలయాల్లోనూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, డీఎల్వో వరప్రసాద్‌రావు, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజి, సీఏ నాగేశ్వరరావు, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ కుమార్, అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి, వీజీవో నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

వేడుకల్లో భాగంగా అశ్వాల, జాగిలాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గుడ్‌లక్, రోమన్ ఫ్లేమ్, గగన్, ఫైటర్, రాణి ఝాన్సీ పేర్లు కలిగిన అశ్వాలతో ఎన్‌సీసీ కేడెట్లు పలు విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అలాగే క్యాండీ, శింబా, బిందు, విరాట్, బ్యూటీ, అస్కార్ అనే జాగిలాలతో టీటీడీ నిఘా, భద్రతా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. ఇక ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. వీరిలో ఎస్వీబీసీ సీఈవో, 36 మంది అధికారులున్నారు. ఉద్యోగుల పిల్లల్లో ఇంటర్‌లో ప్రతిభ చూపిన 19 మందికి రూ.2,116, టెన్త్ విద్యార్థులు 55 మందికి రూ.1,116 నగదు బహుమతులను అందజేశారు.


టీటీడీ ఈవో శ్యామలారావు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఆఫీస్ సబార్డినేట్ దివాకర్, పద్మావతి మేనేజర్ శ్రీనివాసులు, రిసెప్షన్ డిప్యూటీఈవో హరీంద్రనాథ్, కల్యాణకట్ట ఏఈవో రమాకాంత్, ఇంద్రనాథ్, జూనియర్ అసిస్టెంట్ యుగంధర్, పద్మావతి అమ్మవారి ఆలయ అర్చకుడు బాబుస్వామి

త్రివర్ణ పతాక రెపరెపలు

వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాయాల్లో జాతీయ పతాకాన్ని గురువారం ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ● ఎస్వీయూలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, పద్మావతి మహిళా వర్సిటీలో ఇన్‌చార్జి వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజని, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్వీయూలో..


మహిళా వర్సిటీలో..


శ్రీసాయిసుధా స్కూల్‌లో..


వేదవర్సిటీలో..


సంస్కృతవర్సిటీలో..

తిరుపతి రూరల్: ఎస్వీ వేదవర్సిటీలో వీసీ రాణీసదాశివమూర్తి, వెటర్నరీవర్సిటీలో ఇన్‌చార్జి వీసీ డాక్టర్ జేవీరమణ, వ్యవసాయ కళాశాలలో ఏడీ డాక్టర్ ఎంవీరమణ, సంస్కృత వర్సిటీలో అతిథిగా హాజరైన నాగార్జునవర్సిటీ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తితో మాజీ వీసీ కేఈ దేవనాథన్ కలసి మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. తిరుపతిరూరల్‌మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్‌బాబు, ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. తుమ్మలగుంట నలందనగర్‌లోని శ్రీసాయిసుధాస్కూల్‌లో కరస్పాండెంట్ డాక్టర్ సుధారాణి, ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ, మేనేజర్ పుష్ప, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్వీ వ్యవసాయ కాలేజీలో..

తిరుపతి(విద్య): రేణిగుంట రోడ్డులోని అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో చైర్మన్ డాక్టర్ ఆర్.తిప్పారెడ్డి, లిటిల్‌ఏంజల్స్ స్కూల్‌లో చైర్మన్ కె.రాజగోపాల్ రెడ్డి, చైర్‌పర్సన్ ఎం.రమాదేవి, వీక్షదిస్కూల్‌లో చైర్మన్ డాక్టర్ టి.రామకృష్ణారెడ్డి, పట్నూలువీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం భీమినేని మునికృష్ణనాయుడు, విశ్వంస్కూల్‌లో కరస్పాండెంట్ తులసీవిశ్వనాథ్, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డిలు మువ్వన్నెల జాతీయజెండాని ఎగురవేసి వందనం సమర్పించారు.


లిటిల్‌ఏంజల్స్ స్కూల్‌లో..


అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో..


మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న అత్యవసర విభాగాధిపతి డాక్టర్ శివశంకర్


ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు

● పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. రుయాస్పత్రి ఏఆర్ఎంవో డాక్టర్ హరికృష్ణ, హెల్త్ సూపర్‌వైజరు ప్రకాష్, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు, స్విమ్స్ అత్యవసర విభాగాధిపతి డాక్టర్ శివశంకర్ తదితరులు ఉన్నారు.


మొదటి బహుమతి అందుకుంటున్న కార్పొరేషన్ అధికారులు - ద్వితీయ బహుమతి అందుకుంటున్న వ్యవసాయ శాఖాధికారులు

తిరుపతి కార్పొరేషన్ శకటానికి మొదటి బహుమతి

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 15: తిరుపతిలోని రిజర్వు పోలీసు పరేడ్ గ్రౌండులో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో వివిధ ప్రభుత్వ శాఖలు శకటాల ప్రదర్శన నిర్వహించాయి. ఇందులో తిరుపతి కార్పొరేషన్ శకటానికి మొదటి బహుమతి లభించింది. వ్యవసాయ శాఖకు ద్వితీయ, పరిశ్రమల శాఖకు తృతీయ బహుమతి లభించింది.

రాష్ట్రస్థాయి సేవ, డీజీపీ కమాండెంట్ పతకాలు

జిల్లా పోలీసు శాఖలో 2022కి సంబంధించి రాష్ట్ర స్థాయి సేవ పతకాలు అందజేశారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నుంచి ఈ పతకాలు అందుకున్న వారిలో.. గోపాల్ రెడ్డి, సురేష్ బాబు, జయప్రసాద్, ధనంజయులు ఉన్నారు. వీరితో పాటు డీజీపీ కమాండేషన్ 2022కి సంబంధించి పతకాలు అందుకున్న వారిలో.. ప్రసాద్ రాజు, వెంకటేశ్వర రాజు, ఆషా, దామోదర్, చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, షేక్ అబ్దుల్, గోపీకృష్ణ, చెంగల్‌రెడ్డి, రెడ్డిమోహన్, లక్ష్మయ్య, మునిరామయ్య ఉన్నారు. ఇక మెప్మాలోని 6920 స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ 96 కోట్ల చెక్కును మంత్రి ఆనం, కలెక్టర్ వెంకటేశ్వర్ కలిసి అందజేశారు. పులిగుండ్రం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల తుమ్మెద గేయ నృత్య ప్రదర్శనలతోపాటు ఎనిమిది ప్రాంతాలకు చెందిన విద్యార్థులు నృత్య ప్రదర్శలు అలరించాయి. జాగిలాల ప్రదర్శనలూ ఆకట్టుకున్నాయి.


తృతీయ బహుమతి అందుకుంటున్న పరిశ్రమల శాఖ అధికారులు




'డీజీపీ కమాండేషన్' పతకాలు మంత్రి నుంచి అందుకుంటున్న ప్రసాద్ రాజు, రామకృష్ణ, వెంకటేశ్వర రాజు, దామోదరం, చంద్రశేఖర్, ఆశ, షేక్ అబ్దుల్, గోపీకృష్ణ, చెంగల్ రెడ్డి, రెడ్డి మోహన్, కార్తీక్, మునిరామయ్య

వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలి

ఉద్యోగులకు సదరన్ డిస్కం సీఎండీ సంతోషరావు సూచన


ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న సీఎండీ సంతోషరావు


సీఎండీ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏఏవో అంజనప్ప, జ్ఞాపిక అందుకొంటున్న ఆర్ఏసీ జీఎం కృష్ణారెడ్డి తదితరులు

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 15: వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని ఉద్యోగులకు సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోషరావు సూచించారు. తిరుపతిలోని డిస్కం కార్యాలయంలో గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. రైతులకు ప్రభుత్వం ఉచితంగా తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. సంస్థ పరిధిలో 11.93 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. విద్యుత్ సరఫరాలో నష్టాలను తగ్గించడానికి పటిష్ఠమైన చర్యలు తీసుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తులు పెంపొందించడానికి పీఎం సూర్యా ఘర్ ముఫ్త్ బిజిలీ పథకం కింద ఇప్పటికి 7458 మందికి సర్వీసులకు అనుమతులు లభించాయన్నారు. ఇందులో 58 సర్వీసుల పనులు ప్రారంభించామన్నారు. భవనాలపై రూడా రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసి సంస్థ సహకరిస్తోందన్నారు. ఈ ఏడాది విదుత్ పంపిణీ నష్టాలను 8.06కు తగ్గించామని చెప్పారు. ఉత్తమ సేవలందించిన వారికి జ్ఞాపికలతోపాటు ప్రశంసాపత్రాలు అందించారు. ఉద్యోగులకు నిర్వహించిన పోటీల్లో ఆర్ఏసీ విభాగం జీఎం ఎం.కృష్ణారెడ్డి టీమ్ ప్రథమ బహుమతి గెలుచుకుంది.



పాత తిరుచానూరు రోడ్డులోని విద్యుత్ ఈఈ కార్యాలయం వద్ద తిరుపతి టౌన్,రూరల్ డివిజన్ల ఈఈలు కె.వాసుదేవరెడ్డి,ఎన్.వాసురెడ్డిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్ఈ కార్యాలయంవద్ద సూపరింటెండెంట్ ఇంజనీరు సురేంద్ర నాయుడు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఏవో టి.జయరాం,సిబ్బంది పాల్గొన్నారు.


సత్యనారాయణకు ప్రశంసాపత్రం అందజేస్తున్న చెంగల్‌రెడ్డి

తిరుపతి (ఆర్టీసీ): ఆర్టీసీ జిల్లా కార్యాలయంలో డీపీటీవో చెంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీబీఎస్ బెస్ట్ సూపర్‌వైజర్, ఈయూ జిల్లా కార్యదర్శిగా రెండు ఉత్తమ సేవా పతకాలు తాండాయం సత్యనారాయణ అందుకున్నారు. రీజనల్ కోర్‌గ్రూప్ సూపర్‌వైజర్ భానుప్రసాద్‌కు ఉత్తమ సేవాపతకం, పలువురు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను డీపీటీవో అందజేశారు.

● కొర్లగుంట మారుతీనగర్‌లోని శ్రీబాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు శేఖర్, యూనియన్ ఫౌండర్ తంగవేలు, సభ్యులు పాల్గొన్నారు.

● కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు చైర్మన్ డాక్టర్ పి.సి.రాయలు ఆధ్వర్యంలో గాంధీరోడ్డులో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షుడు అజయ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి,తదితరులుపాల్గొన్నారు.


కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో


ఎస్వీ జూనియర్ కళాశాలలో.., సంజయ్‌గాంధీ కాలనీ స్కూల్లో..

తిరుపతి(విద్య): ఎస్వీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు. సంజయ్‌గాంధీ మున్సిపల్ స్కూల్లో ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ డి.శారద, హెచ్‌ఎం ధనుంజయులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు. అక్కారంపల్లిలోని ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు స్పిక్ అండ్ గ్రీన్‌స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ సంస్థ నిర్వహకుడు గంగాధర్ నోట్ పుస్తకాలు, బ్యాగులను ఉచితంగా అందజేశారు. రాఘవేంద్ర నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, నేతలు భానుప్రకాష్‌రెడ్డి, పార్థసారథి, నరేంద్రరెడ్డి, వరప్రసాద్, డాక్టర్ శ్రీహరి, జల్లి మధుసూదన్, డాక్టర్ నరేష్, మల్లకుప్పం శేఖర్, గుండాల గోపీనాథ్, ప్రశాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(నేరవిభాగం/జీవకోన):ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ వెంకట్రావు, సెబ్ అదనపు ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ రాజేంద్ర, తిరుపతి సెబ్ కార్యాలయంలో సీఐ వెంకటసుబ్బారెడ్డి, ఏసీబీ, సీఐడీ, విజిలెన్సు, వాణిజ్యపన్నుల శాఖ, కోర్టులు, పాస్‌పోర్టు కార్యాలయంలో ఆయా విభాగాల అధిపతులు జాతీయ జెండా ఎగురవేసి, వందనం చేశారు.

● తిరుపతి జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో డీటీవో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఎంవీఐలు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, కుసుమ, ఏఎంవీఐ స్వర్ణలత, ఏవోలు శ్రీనివాసులు, విజయ, ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్ అందజేత

దొరవారిసత్రం, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కెనరా బ్యాంక్ అంబేడ్కర్ విద్యా జ్యోతి పథకం కింద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేసింది. దొరవారి సత్రం కెనరా బ్యాంక్ మేనేజర్ హనుమంత్ నాయక్ స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 5, 6, 7 తరగతుల్లో ముగ్గురు విద్యార్థులకు ఒక్కరికి రూ.3వేలు వంతున, అలాగే 8, 9, 10 తరగతుల్లో ముగ్గురికి రూ.5 వేలు వంతున అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో జింక మృతి

దొరవారిసత్రం, ఆగస్టు 15 : దొరవారిసత్రం మండలం కలగుంట బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో జింక మృతి చెందింది. జింక రహదారి దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో మృతి చెందింది. మృతి చెందిన జింకకు అటవీశాఖ సిబ్బంది పంచనామా చేసి పూడ్చిపెట్టారు.

వెంకటరెడ్డికి కన్నీటి వీడ్కోలు


పాడె మోస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

డక్కిలి, ఆగస్టు 15 : టీడీపీ సీనియర్ నాయకులు, డక్కిలి మాజీ ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి అంత్యమయాత్ర గురువారం ఆయన స్వగ్రామమైన మాటుమడుగులో జరిగింది. వెంకటరెడ్డిని కడసారి చూసేందుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు తరలివచ్చారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు వెంపటి మాధవనాయుడులు వెంకటరెడ్డి పాడెను మోశారు. వెంకటరెడ్డి పార్థివ దేహానికి టీడీపీ జెండా కప్పిన అనంతరం అంతిమయాత్ర చేపట్టారు. కాగా వెంకటరెడ్డికి దహన సంస్కారాలను ఆయన కుమారుడు డక్కిలి మండల టీడీపీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి నిర్వహించారు. ఈ అంతిమ యాత్రలో వెంకటగిరి ఏఎంసీ మాజీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీకే ప్రసాద్ నాయుడు, డక్కిలి మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

దేశీయ మార్కెట్‌లో ఆడిదాస్ ఉత్పత్తులు

● అపాచీ పరిశ్రమ జీఎం ముత్తుగోవిందస్వామి

తడ, ఆగస్టు 15 : ఇప్పటి వరకు అంతర్జాతీయ మార్కెట్‌కే పరిమితమైన అడిదాస్ ఉత్పత్తులను దేశీయ మార్కెట్‌లకు పరిచయం చేస్తున్నామని అపాచీ పరిశ్రమ జీఎం ముత్తుగోవిందస్వామి వెల్లడించారు. గురువారం మాంబట్టు సెజ్‌లోని అపాచీ పరిశ్రమలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా ఆడిదాస్ బూట్లు, చెప్పులను తయారుచేస్తున్నామన్నారు. ప్రస్తుతం నెలకు లక్ష జతల బూట్లను తయారుచేస్తున్నామని రాబోయే రోజుల్లో 3 లక్షల బూట్లను తయారుచేసే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి, ఇడుపులపాయల్లో ఏర్పాటు చేయతలపెట్టిన తమ అనుబంధ పరిశ్రమలు మరో 18 నెలల్లో పూర్తయి ఉత్పత్తులు మొదలవుతాయన్నారు. సమావేశంలో పరిశ్రమ డైరెక్టర్ గెవిన్‌చాంగ్, పీఆర్‌వో మోహన్, తదితరులు ఉన్నారు.

భర్త మృతిపై అనుమానంతో ఫిర్యాదు


వెంకటాద్రి మృతదేహం

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 15: తన భర్త మృతిపై అనుమానంతో ఓ వివాహిత అలిపిరి పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. రేణిగుంట మండలం పాంచాలినగర్‌కు చెందిన టైలర్ వెంకటాద్రితో 2001 ఏప్రిల్‌లో నాగమణికి వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు పుట్టారు. కొన్నేళ్లుగా ధనలక్ష్మి అనే మహిళతో వెంకటాద్రి వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం భార్యకు తెలిసి రేణిగుంట స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వారు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా మార్పు రాలేదు. ఆ తర్వాత కూడా భార్యను విడిచిపెట్టి ధనలక్ష్మి ఇంట్లోనే ఉండేవాడు. ఈ క్రమంలో ధనలక్ష్మి తన కుమారుడికి ఫోన్‌చేసి మీ తండ్రి చనిపోయాడని చెప్పారు. వెంటనే నాగణి తన తమ్ముడు, కుమారుడితో కలిసి ధనలక్ష్మి ఇంటి వద్దకు వెళ్లేసరికి వెంకటాద్రి చనిపోయి ఉన్నాడు. తన భర్త మరణంపై అనుమానం ఉందని, విచారించాలని నాగమణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తిరుచానూరు ఆలయంలో నేడు వరలక్ష్మివ్రతం


ముస్తాబైన ఆస్థాన మండపం

తిరుచానూరు, ఆగస్టు 15: శ్రీవారి పట్టపురాణి పద్మావతీ దేవి కొలువైన తిరుచానూరులో శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించడానికి టీటీడీ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఆలయ సమీపంలోని ఆస్థాన మండపం వేదికగా ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా అమ్మవారి ఉత్సవమూర్తిని కొలువు దీర్చి అర్చకులు వ్రతం నిర్వహించనున్నారు.వ్రతంలో సుమారు వెయ్యిమంది గృహస్థులు పాల్గొంటారని టీటీడీ డిప్యూటీ ఈవో గోవిందరాజన్ తెలిపారు.భక్తులు సాంప్రదాయవస్త్రాలు ధరించి వ్రతంలో పాల్గొనాలని టీటీడీ సూచించింది. వ్రతాన్ని పురస్కరించుకుని ఆలయంలో శుక్రవారం అభిషేకానంతరం పూజ వీఐపీ బ్రేక్, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం రద్దు చేశారు.సాయంత్రం మహాలక్ష్మి అలంకరణలో పద్మావతి దేవి స్వర్ణరథంపై కొలువుదీరి 6 నుంచి 7గంటల మధ్య తిరుమాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు.

త్యాగధనుల పోరాటాలతోనే స్వాతంత్ర్యం



మహనీయుల సైకతశిల్పాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్, ఆర్డీవో కిరణ్‌కుమార్ తదితరులు - సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు


బీసీ గురుకుల కళాశాలలో ఎమ్మెల్యే విజయశ్రీ

గూడూరు, ఆగస్టు15:ఎందరో త్యాగధనుల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 78వ స్వాతంత్ర్యదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే, ఆర్డీవో కిరణ్‌కుమార్, డీఎస్పీ రమణకుమార్‌లు జాతీయజెండాకు అభివాదం తెలిపి.. పోలీసులు, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సైకతశిల్పి సనత్‌కుమార్ రూపొందించిన మహనీయుల సైకతశిల్పాలను, వివిధశాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్‌ను తిలకించారు. వివిధశాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. డ్రోన్ సాయంతో జాతీయ జెండాను ఎగురవేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా యువత ముందడుగు వేసి దేశాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఆర్డీవో కిరణ్‌కుమార్, డీఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, కళాజాతా బృందాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలు శాఖలలో ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కిరణ్ కుమార్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు చంద్రశేఖర్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రమణ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకొన్నారు.

డక్కిలి : తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీపీ గోను రాజశేఖర్, వైద్యాధికారిణి బిందుప్రియ వారి కార్యాలయాల్లో, బాలయోగి బాలికల గురుకుల కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగమణి, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ చౌడయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

దొరవారిసత్రం:బీసీ బాలుర గురుకుల కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే విజయశ్రీ ఎగురవేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులతో కలసి జెండా వందనం చేశారు. ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తహసీల్దారు శైలా కుమారి, ఉప ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి, ఎస్‌ఐ తిరుమలరావులు వారి కార్యాలయాల్లో జెండావిష్కరణ చేశారు. మావిళ్ళపాడు మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలసి ఆయన పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓజిలి : తహసీల్దారు పద్మావతి, ఎంపీపీ అరుణమ్మ, ఎంఈఓ శైలజ, ఎస్‌ఐ రవిబాబులు తమతమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



జాతీయజెండాకు అభివాదం చేస్తున్న జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం, 9వ బెటాలియన్‌లో కమాండెంట్

గూడూరు అర్బన్, ఆగస్టు 15: ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించేందుకు ఎందరో మహనీయులు అనేక త్యాగాలు చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రజలందరూ ముందుకు వెళ్లాలని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం అన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగివుండాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని పలుకూడళ్ల వద్ద బీజేపీ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణమనాయుడు, రవీంద్రరాజు, ఆది తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్ :నాయుడుపేట కోర్టు ప్రాంగణంలో సివిల్ జడ్జి అనూష జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.అలాగే డీఎస్పీ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో, పట్టణ పోలీస్ స్టేషన్‌లో, మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో తహసీల్దారు గీతావాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పసల గంగాప్రసాద్, సీనియర్ న్యాయవాదులు పార్థసారధి రెడ్డి, సోమశేఖర్, దశయ్య, కుమార్, అర్బన్, రూరల్ సీఐలు బాబి, సంఘమేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విచ్చేసి జెండాను ఎగురవేశారు. అనంతరం అంబేడ్కర్ బాలికల గురుకులంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసగించారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రమీలారాణి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నరసింహారావు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మురళీకృష్ణ జెండా ఎగురు వేశారు. బాలికల బీసీ వసతి గృహం వద్దనున్న స్వాతంత్ర్య సమరవీరుల స్థూపం వద్ద మున్సిపాలిటీ కమిషనర్ చెల్లు గంగాప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిట్టమూరు : చిట్టమూరు జీఎం నాయుడు ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ కార్యాలయాలలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తహసీల్దార్ ప్రసాద్, ఎంపీపీ విజయలక్ష్మి, ఎస్‌ఐ చిన్నబలరామయ్య వారి కార్యాలయాల్లో, పాఠశాలల్లో విద్యా కమిటీ ఛైర్మన్‌లు జెండాను ఎగురవేశారు. టీఎంఆర్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గణపర్తి గోపాల్ నాయుడు, సర్పంచ్ కోటయ్య, హెచ్‌ఎం గిరిబాబు, డీటీలు విజయలక్ష్మి, నిరంజన్ కుమార్, పీడీ మహిపతి, పాఠశాల ఛైర్మన్ నారాయణ, బషీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరు : తహసీల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్ వారి కార్యాలయాల్లో, కొత్తూరు టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

వెంకటగిరిటౌన్ : మండల పరిధిలోని 9వ బెటాలియన్‌లో స్వాతంత్ర్యం దిన వేడుకలు కమాండెంట్ ప్రకాష్ ఘనంగా నిర్వహించారు. ఎనిమిది మందికి ఉత్తమ సేవా పథకాలు అందించారు. వెమలపాళెంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద గుమ్మళ్లపు డిల్లీబాబు జాతీయ జెండా ఎగరవేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమణ, ఎస్‌ఐ జిత్యానాయక్, ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ తులసీజ్యోతి జెండా ఎగరవేశారు. బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్‌ఎస్‌ఆర్ నాయుడు జాతీయ జెండా ఎగురవేశారు.

సూళ్ళూరుపేట రోడ్డుకు మరమ్మతులు



రోడ్డుకు ఇరువైపులా గుంతలకు తోలిన మట్టి - రోడ్డులో గుంతలపై వేసిన తారు

● అమల్లోకి పవన్ కల్యాణ్ ఆదేశాలు

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 15: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో సూళ్ళూరుపేట రోడ్డుకు మరమ్మతులను బుధవారం నుంచి చేపట్టారు.ఈ నెల 13న షార్‌లో పర్యటించినప్పుడు బీఎన్‌కండ్రిగ నుంచి సూళ్ళూరుపేటకు వచ్చే రోడ్డు గుంతలమయమై అధ్వానంగా ఉందని అధికారులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు.స్పందించిన ఆయన వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. దీంతో బీఎన్‌కండ్రిగ నుంచి సూళ్ళూరుపేట మండలం పెరిటిపాడు వరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన గుంతలకు మట్టి తోలి రోలింగ్ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్డును విస్తరించాలి

బీఎన్‌కండ్రిగ నుంచి సూళ్ళూరుపేట వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనుల కోసం గత వైసీపీ ప్రభుత్వంలో రూ.12కోట్లు మంజూరు చేశారు.ఈ పనులకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 2021 ఆగస్టు 8న బీఎన్‌కండ్రిగ మార్కెట్ యార్డు దగ్గర ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అయితే పనులు కల్వర్టు నిర్మాణాలతో ఆగిపోయాయి.సూళ్ళూరుపేట బైపాస్ నుంచి పెరిడిపాడు వరకు 9 కిలోమీటర్ల రోడ్డు పనులు మాత్రం పూర్తి చేశారు.దీంతో బీఎన్‌కండ్రిగ నుంచి సింగిల్ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. తడ, సూళ్ళూరుపేట పరిసరాల్లో వున్న పరిశ్రమల కార్మికులతో పాటు రైలు మార్గంలో సూళ్ళూరుపేట నుంచి చెన్నై, విజయవాడలకు వెళ్లే ప్రయాణికులు అధిక సంఖ్యలో ఈ రహదారి నుంచే వెళుతుంటారు.సింగిల్ రోడ్డు కావడానికి తోడు ఇరువైపులా గుంతలు వాహనదారులకు ప్రాణసంకటంగా మారాయి.రహదారి పక్కకు దిగితే గోతిలో పడడం ,దిగకుండా రహదారి అంచులో వెళితే ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వమైనా ఈ రోడ్డును విస్తరించాలని కోరుతున్నారు.

చెంగాళమ్మ సేవలో ఇస్రో ఛైర్మన్..



సూళ్లూరుపేట, ఆగస్టు 15: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ గురువారం రాత్రి సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయానికి విచ్చేసి పూజలు చేశారు. ఇన్ చార్జి ఈవో శ్రీనివాసబాబు స్వాగతం పలికారు. దర్శనాంతరం ఆలయం వెలుపల విలేకర్లతో సోమనాథ్ మాట్లాడుతూ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ ప్రయోగం నిర్ధేశించిన సయమానికే జరుగుతుందన్నారు.

శ్రీవారి సేవలో ఇస్రో శాస్త్రవేత్తలు


ఆలయం ముందు ఇస్రో అధికారుల బృందం

తిరుమల, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని గురువారం ఇస్రో శాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. ఎస్ఎస్ఎల్వీ-డీ3 నమూనాతో తిరుమలకు చేరుకున్న ఇస్రో డైరెక్టర్ ఏకె పాత్ర ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు, అధికారులు ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లారు. నమూనాను శ్రీవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.


పెంచలకిషోర్(డీఆర్వో)- నిషాంత్ రెడ్డి(ఆర్డీవో) - రామ్మోహన్, చంద్రశేఖర నాయుడు (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు)- జయరాజ్ (సర్వే అధికారి)- రాజారఘువీర్ (డీఎస్‌వో)- సుశీలాదేవి (డీపీవో) - శేఖర్ (డీఈవో) - గీతారాణి (పట్టుపరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు)- లక్ష్మి (సహకార శాఖాధికారి) - నాగరాజు (మత్స్యశాఖాధికారి) - ప్రభావతి (డీఆర్‌డీఏ పీడీ)


రాధమ్మ (మెప్మా పీడీ) | చరణ్ (సహాయ ఆడిట్ అధికారి) | చెన్నయ్య (సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్) | ప్రసాదరావు (వ్యవసాయశాఖ అధికారి) | మధుసూదనరావు (ఆర్‌అండ్‌బీ ఇంజనీరు) | లక్ష్మీకర రెడ్డి (ట్రెజరీ అధికారి) | రవికుమార్ (పశు సంవర్ధక శాఖ డైరెక్టర్) | మురళీకృష్ణ (సీఈవో సెట్విన్) | బాలకొండయ్య (సమాచార శాఖ డీడీ)


సురేంద్రనాయుడు (ఎస్పీడీసీఎల్ ఎస్ఈ) | చెంగల్‌రెడ్డి (డీపీటీవో) | శ్రీనివాసరావు (డ్వామా పీడీ) | జానకిరాం (ఎక్సైజ్ సూపరింటెండెంట్) | రామయ్య (ఫైర్ ఆఫీసర్) | రమణప్రసాద్ (టూరిజం శాఖ ఆర్డీ) | రూపేంద్ర నాథరెడ్డి (టూరిజం అధికారి) | సయ్యద్ సాహెబ్ (డీఎస్‌డీవో) | ఆదినారాయణ (డీటీవో)

ప్రతిభకు ప్రశంస


తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి

శ్రీకాళహస్తి
సత్యవేడు

ఊరూవాడా వెల్లివిరిసిన దేశభక్తి

ప్రభుత్వ కార్యాలయాల్లో,విద్యాసంస్థలో మువ్వన్నెల రెపరెపలు




శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కేవీబీపురంలో కసూర్బా స్కూలులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

శ్రీకాళహస్తి, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఆర్డీవో కార్యాలయం వద్ద వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతితోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు చెంచయ్యనాయుడు, మునిరాజానాయుడు పాల్గొన్నారు. పురపాలకసంఘ కార్యాలయం, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. న్యాయస్థాన భవనంలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ జాతీయ జెండా ఎగురవేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో ఈవో ఎస్వీఎస్ఎన్ మూర్తి జెండా ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు విజయకుమార్, బీజేపీ ఆధ్వర్యంలో భేరివారి మండపం వద్ద రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జనసేన కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి కోట వినుత ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సూపరింటెండెంట్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు. **కేవీబీపురం:** మండలకేంద్రంలోని ఆదర్శ, కసూర్బా పాఠశాలల్లో ఎమ్మెల్యే ఆదిమూలం జెండా ఎగురవేశారు. గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీడీవో రామచంద్రయ్య, తహసీల్దారు దస్తగిరయ్య, ఎంఈవోలు లక్ష్మీపతి, రవికుమార్, ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి, ప్రత్యేక అధికారి సుకన్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **బుచ్చినాయుడుకండ్రిగ:** తమ కార్యాలయాల్లో తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీపీ సుబ్బలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు ఆరిణి ప్రతిమ, ఏఎస్ఐ నారాయణమూర్తి, రవీంద్రనాథ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పల్లమాల, ఆలత్తూరు, కారణిమిట్ట పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. కల్లివెట్టు విద్యార్థుల వేషధారణలు, విన్యాసాలు ఆకుట్టుకున్నాయి. **సత్యవేడు:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ, కోర్టు ఆవరణలో ఇన్‌చార్జి న్యాయమూర్తి సీ.జానకి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టీవీ సుబ్రమణ్యం, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ మురళి జెండా ఆవిష్కరించారు. శ్రీసిటీలో స్థానిక బిజినెస్ సెంటర్ ప్రాంగణం వద్ద జరిగిన కార్యక్రమంలో శ్రీసిటీ అసిస్టెంట్ డెవలప్‌మెంట్ కమిషనర్ సత్యనారాయణ జాతీయ పతాకం ఎగురవేశారు.. ఈ సందర్భంగా శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించారు. శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవి సన్నారెడ్డి ఉద్యోగులకు, పరిసర గ్రామాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.





శ్రీసిటీలో కవాతు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది-భేరివారి మండపం వద్ద జెండా వందనం చేస్తున్న కోలా ఆనంద్- శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉద్యోగి సురేష్

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి పూజలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 15: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మేధో గురుదక్షిణా మూర్తికి గురువారం ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా కలశ ప్రతిష్ఠ ఏర్పాటు చేశారు. అనంతరం వినాయక పూజల కలశ పూజ వైదిక క్రతువులు నిర్వహించారు. స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. సుగంధ పూలు, స్వర్ణాభరణాలతో విశేషంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. మహామంగళ హారతులు ఇచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్కౌట్స్‌గైడ్స్ విన్యాసాలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 15: స్వాతంత్ర్య దిన వేడుకల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ చేసిన పిరమిడ్ విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి స్కార్ఫ్ ధరింపజేసి సాదరంగా ఆహ్వానించారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, సరస్వతీబాయ్, బాబుఅగ్రహారం, భాస్కరపేట పురపాలకసంఘ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ జూనియర్ కళాశాలల స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండాకు వందనం సమర్పించారు. వారి విన్యాసాలు ఆకట్టుకున్నాయి. స్కౌట్స్ మాస్టర్లు వెంకటాద్రి, ధనూష్, మురళి, యోగానందం పాల్గొన్నారు.

జనసేన క్రియా వలంటీర్లకు సత్కారం

శ్రీకాళహస్తి, ఆగస్టు 15: జనసేనలో అత్యధికంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించిన క్రియా వలంటీర్లను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట వినుత గురువారం సన్మానించారు. పట్టణ పార్టీ కార్యాలయంలో బహుమతులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 7,360 సభ్యత్వాలను నమోదు చేయించి రాయలసీమలోనే శ్రీకాళహస్తి రెండవ స్థానంలో నిలిచిందన్నారు. కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, జయలలిత, పేట చిరంజీవి తదితరులున్నారు.

విమానాశ్రయంలో మువ్వన్నెల రెపరెపలు



విమానాశ్రయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన విమానాశ్రయ డైరెక్టర్ శ్రీనివాసరావు, అధికారులు,సిబ్బంది

రేణిగుంట, ఆగస్టు 15: రేణిగుంట విమానాశ్రయంలో గురువారం విమానాశ్రయ డైరెక్టర్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల వందనాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా మొక్కలను నాటారు. విమానాశ్రయ ఆవరణలో వీఐపీలు బస్సులో వెళుతుండగా తీవ్రవాదులు కిడ్నాప్ చేస్తే సీఐఎస్ఎఫ్ దళాలు రక్షించే మాక్ ప్రదర్శన ఆకట్టుకుంది. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, రైల్వేస్టేషన్, పోలీస్ స్టేషన్లలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు,దుస్తులను అందజేశారు. అమరరాజా విద్యాలయంలో వేడుకలను నిర్వహించారు .


విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

పిచ్చాటూరు, ఆగస్టు 15: రామగిరి పాఠశాలలో టీడీపీ నాయకురాలు రాజేశ్వరి విద్యార్థులకు స్వీట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, శానిటరీ వర్కర్లను సత్కరించారు. తహసీల్దార్ , ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్‌లతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎస్ఐ వెంకటేశ్వరులు, ఎంపీడీవో రాధారాణి, ఎల్ఐసీ ఏజెంట్ త్యాగరాజులకు ఉత్తమ అవార్డులు ప్రశంసా పత్రాలు లభించాయి.

విద్యార్థులకు అట్టలు, పెన్నుల పంపిణీ

కేవీబీపురం, ఆగస్టు15: ఓళూరు పాఠశాలలో గురువారం ఆటల, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు సర్పంచ్ సురేష్ అట్టలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. విజేతలకు బహుమతులను అందజేశారు. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాబుశెట్టి, మస్తాన్ పాల్గొన్నారు.

జాతీయ విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య వేడుకలు



మాట్లాడుతున్న ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ

ఏర్పేడు, ఆగస్టు 15: ఏర్పేడు వద్ద తిరుపతి ఐఐటీలో డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జంగాలపల్లి వద్ద ఐసర్ డైరెక్టర్ శాంతను భట్టాచార్య జెండా ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు భార్గవి, ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో టీడీపీ మండలాధ్యక్షులు పొన్నారావు, జడ్పీటీసీ కావేరి తిరుమలయ్య, ఎంపీడీవో గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు. అమృత్ సరోవర్ వద్ద ఉపాధి హామీ పథకం అధికారుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సూరినాయుడు, ఏపీవో దేవరి, నాయకులు భూపతియాదవ్, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకోట వేడుకల్లో సంతవేలూరు విద్యార్థిని



వరదయ్యపాళెం, ఆగస్టు 13: న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మండలంలోని సంతవేలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని డీ ఝాన్సీ, తెలుగు ఉపాధ్యాయురాలు ఎన్‌వీలతలు పాల్గొన్నారు. వీరికి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనే అవకాశం దక్కింది. ఈనెల 16, 17వ తేదీల్లో ప్రధానమంత్రి సంగ్రహాలయ, ఇండియాగేట్, నేషనల్ వార్ మెమోరియల్, రాజ్‌ఘాట్‌లను వీరు అధికారికంగా సందర్శించనున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ తదితరులు వీరిని అభినందించారు.

పేదలకు అన్నదానం



శ్రీకాళహస్తి, ఆగస్టు 15: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద గురువారం డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కోట వినుత హాజరై సుమారు 500మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ప్రతివారం పేదలకు అన్నదానం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో వీర మహిళలు శారద, గాయత్రి, నిర్మల, జనసేన నాయకులు దేవరాజ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మునిసురేష్ పిళ్లై నుంచి బహుమతి అందుకుంటున్న మధుమిత

శ్రీకాళహస్తి, ఆగస్టు 15: శ్రీకాళహస్తిలోని ఆదర్శిని భారతమ్మ ఎల్లయ్య ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్పీబీఎస్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వివేకానందుడి జీవితంపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు స్వాతంత్ర్య దిన వేడుకల్లో బహుమతి ప్రదానం చేశారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో బహుమతులు సాధించిన మధుమిత, గేయని, మోక్షిత, హారిక, జాహ్నవి, యామిని, సన్నీ, శ్రీధర్, హేమంత్‌కు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ట్రస్టు అధ్యక్షుడు కె.ఎ.మునిసురేష్‌పిళ్లై బహుమతులు అందజేశారు. వైఫల్యాలకు కుంగిపోకుండా ముందుకు సాగితే విజయం దక్కుతుందని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు కె.రాజేశ్వరి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్ బాబు, ప్రభావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వరస్వామి ధ్వజారోహణం



శ్రీకాళహస్తి, ఆగస్టు 15: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులోని అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హాజరై పూజా ద్రవ్యాలను అందించారు. ముందుగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ఆవణలో ధ్వజరోహణ కార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడికి స్వాగతం



విమానాశ్రయంలో స్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

రేణిగుంట, ఆగస్టు 15: అసెంబ్లీ స్పీకర్ అయన్నపాత్రుడుకు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. గురువారం సాయంత్రం ఆయనకు కలెక్టర్ వెంకటేశ్వర్, జేసీ శుభం బన్సల్, ఎస్పీ సుబ్బరాయుడు,ఆర్డీవో రవి శంకర్‌రెడ్డి, తహసీల్దారు సురేష్‌బాబు స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ రోడ్డు మార్గాన తిరుమల వెళ్లారు. శుక్రవారం శ్రీవారిని, తిరుచానూరు, కాణిపాకం దర్శనానంతరం తిరుపతి పద్మావతి అతిథి గృహానికి చేరుకుంటారు. ఆదివారం ఉదయం తిరువాణ్ణమలై వెళతారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు



ఆలయ ధ్వజస్తంభం వద్ద సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిట్టల్

శ్రీకాళహస్తి, ఆగస్టు 15: శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిట్టల్, ఇస్రో డైరెక్టర్ ఏకే త్రిపాఠి బృందం ఉన్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉత్తమ సేవకులకు పురస్కారం

శ్రీకాళహస్తి,ఆగస్టు 15: పలు ప్రభుత్వ శాఖలో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన పలువురు గురువారం పురస్కారాలు అందుకున్నారు. పురపాలక సంఘం కమిషనర్ రమేష్‌బాబు, ఎంపీఐ దామోదర్‌నాయుడు. తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నుంచి అందుకున్నారు. **బుచ్చినాయుడుకండ్రిగ:** ఎస్ఐ వెంకటనరసింహ, హౌసింగ్ ఏఈ సుబ్రమణ్యంలు మంత్రి రామనాయణ రెడ్డి నుంచి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. **వరదయ్యపాళెం:** శ్రీసిటీ ఏఎస్ఐ దయానిధి మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. **నారాయణవనం:** ఉత్తమ సేవలందించినందుకు పుత్తూరు రూరల్ సీఐ భాస్కర్ నాయక్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

పుత్తూరు వార్తలు

సింగిల్ విండో సభ్యులు కేవైసీ సమర్పించండి

నారాయణవనం, ఆగస్టు 15: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో కంప్యూటీకరణ జరుగుతున్న నేపథ్యంలో సభ్యులు ఈనెల 31 లోపు వివరాలను అందివ్వాలని అధికారులు కోరారు. ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్, పాన్ కార్డు వివరాలు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 9052108914లో సంప్రదించాలని ఇన్‌చార్జి పర్సన్ నిరంజన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

హంస వాహనంపై ద్రౌపదిదేవి

పుత్తూరు టౌన్, ఆగస్టు 15: పట్టణంలోని ద్రౌపదిదేవి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు హంస వాహనంపై ఊరేగారు. ఉదయం అమ్మవారికి అభిషేకం చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ యుగంధర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. హంస వాహనంపై అమ్మవారు ఊరేగుతూ దర్శన భాగ్యం కల్పించారు.

వైభవంగా వీరభద్రుని రథోత్సవం



నారాయణవనం, ఆగస్టు 15: నారాయణవనంలోని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం మధ్యాహ్నం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం కళ్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం ఆలయాన్ని తెరిచిన అర్చకులు నిత్య పూజలను పూర్తి చేసి, భద్రకాళి, వీరభద్రస్వామికి స్నపన తిరుమంజనం నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. మధ్యాహ్నం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాధికారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అధికారులు నాగరాజు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో విధుల నిర్వహణ



పుత్తూరులో జెండా వేడుకలు

పుత్తూరు, ఆగస్టు 15 : మహనీయుల స్ఫూర్తితో విధులు నిర్వహిస్తేనే నిజమైన స్వాతంత్ర్యానికి అర్థమని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర అన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా కోర్టు ఆవరణలో ఆయన జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ హరి, కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ జయప్రకాష్, కార్యాలయ సిబ్బంది, మెప్మాసిబ్బంది, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, డిటి సురేష్‌రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య, కెకెసీ విద్యాసంస్థలలో కళాశాల చైర్మన్ కుప్పయ్యశెట్టి, వైస్‌చైర్మన్ నరసింహారావు సిబ్బంది పాల్గొన్నారు.**వడమాలపేట:** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. వడమాలపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ధర్మారెడ్డి, ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షబ్బీర్ అహమ్మద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి చక్రపాణి జెండాఎగురవేశారు. విద్యార్థులకు స్థానిక నాయకులు బహుముతులు అందజేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో యాజమాన్య కమిటీ చైర్మన్లు జెండాలు ఆవిష్కరించారు. **నారాయణవనం:** అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో ఎంఈవో, తహసీల్దార్, పోలీస్ స్టేషన్, వ్యవసాయ కార్యాలయాల్లో అధికారులు పాల్గొన్నారు.

వచ్చేనెల 30న 'దూమ్‌ధామ్' విడుదల

- హెబ్బా పటేల్ -



తిరుపతి అర్బన్, ఆగస్టు 15: తాను కథానాయకిగా నటించిన దూమ్‌ధామ్ చిత్రం వచ్చేనెల 30న విడుదల కానుందని హెబ్బాపటేల్ వెల్లడించారు. గురువారం నగరంలో ఓ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రెండు చిత్రాలు షూటింగ్ జరుగుతున్నాయని, అలాగే వెబ్‌సీరీస్ వచ్చేనెల్లో ప్రారంభమవుతుందన్నారు.

వెంకట వంశీధర్‌కు ఉత్తమ అవార్డు



తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 15: తిరుపతి ఆదాయ పన్నుల శాఖలో జాయింట్ కమిషనర్‌గా పనిచేస్తున్న వెంకట వంశీధర్ ప్రతిభ, ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడం, మొండి బకాయిలు వసూళ్లు, ఆదాయ పన్ను రిటర్న్‌ దాఖలు చేయించడం, కష్టమర్ల సేవలో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయనకు హైదరాబాదులోని ఆ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిటలీ మధుస్మిత నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు.

ఘనంగా అరవిందో జయంతి



ప్రసంగిస్తున్న రంగనాథం

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 15: భారతీయ ఆధ్యాత్మిక మార్గంలో అరబిందో మార్గం భిన్నమైనదని విశ్రాంత విద్యుత్ శాఖ అధికారి కె.రంగనాథం అన్నారు. గురువారం అరబిందో 152వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎన్జీవో కాలనీలోని అరబిందో పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన ప్రసంగించారు. అరబిందో రచనల్లో ఆధునికత, సంప్రదాయం అనే అంశంపై ఆచార్య ఎ.రఘురామరాజు (ఐఐటీ, తిరుపతి), అందరికీ అరవిందులు అనే అంశంపై ఎస్వీయూ తెలుగుశాఖ పరిశోధక విద్యార్థి గరికపాటి రమేష్ బాబు ప్రసంగించారు. అరబిందో సొసైటీ సభ్యులు, ఎన్ఎస్ రవి, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అరబిందో జీవనయానం తెలియజేసే లఘుచిత్రాన్ని ప్రదర్శించారు.

'వరలక్ష్మీ వ్రతం' సందడి





కొనుగోలు దారులతో కిక్కిరిసిన నగరంలోని వీధులు

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 15: శుక్రవారం వరలక్ష్మి వత్రం సందర్భంగా నగరంలోని ప్రధాన మార్కెట్లలో రద్దీ కనిపించింది. గాంధీ రోడ్డు, ఇందిర కూరగాయల మార్కెట్, లీలామహల్, లక్ష్మీపురం, ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద మహిళలు పూజా సామగ్రి కొనుగోలు చేయడం కనిపించింది. సమీప గ్రామాలనుంచి వచ్చిన రైతులు పసుపు మొక్కలు, మామిడి ఆకులు, ఆరటి పిలకలు, ఆకులు, పూలు, కొబ్బరి కాయలు పెద్ద ఎత్తున విక్రయిస్తూ కనిపించారు. తిరుచానూరు అలిమేలుమంగ ఆలయం సహా పలు అమ్మవారి ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నారు.

శ్వాస కోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



శ్వాసకోశ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుబ్బారావు

తిరుపతి(వైద్యం), ఆగస్టు 15: శ్వాస కోశ వ్యాధుల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ శ్వాస కోశ వ్యాధి నిపుణుడు డాక్టర్ సుబ్బారావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఎస్వీ అలెర్జీ అండ్ చెస్ట్ ఆస్పత్రిలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 200 మందికిపైగా రోగులకు పీఎఫ్‌టీ, ఎక్స్‌రే, ఈసీజీ, ఇతర రక్త పరీక్షలతో పాటు శ్వాస కోశ వ్యాధులైన ఆస్తమా, బ్రాంకైటీస్, సీవోపీడీ వంటి వ్యాధులతో పాటు ఇతర ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలను పరీక్షించి, అవసరమైన మందులను అందజేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించండి

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 15: తిరుమల వరాహస్వామి అతిథిగృహం-1లో పనిచేస్తున్న కార్మికురాలు నాగమణి గురువారం తిరుమలలో ఆకస్మికంగా మృతి చెందిందని, ఆమె కుటుంబానికి నష్టపరిహారంగా రూ.ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ నేత టి.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. గురువారం ఆమె విధులు ముగించుకొని దేవుడి దర్శనం కోసం వెళుతున్న సమయంలో ఆకస్మికంగా మృతి చెందినట్లు తెలిపారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఓబీసీ మోర్చా అధ్యక్షుడికి స్వాగతం

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఆగస్టు 15: ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌కు బీజేపీ నాయకులు గురువారం తిరుపతిలో ఘనస్వాగతం పలికారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చిన ఆయన్ను అలిపిరి వద్ద సత్కరించారు. భానుప్రకాష్‌రెడ్డి, జల్లి మధుసూదన్, గుండాల గోపీనాథ్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి చంద్రబాబుయాదవ్, దీపక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో మంగళవారం స్థానికులకు ప్రత్యేక దర్శనం కల్పించాలి

మంగళం, ఆగస్టు 15: తిరుపతి నగర వాసులకు ప్రతి మంగళవారం ఉచిత ప్రత్యేక దర్శనం కల్పించాలని కాంగ్రెస్‌పార్టీ నగర అధ్యక్షుడు యార్లపల్లి గోపి కోరారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అలిపిరి వద్ద త్రిలోక్ సంస్థకు కేటాయించిన 150 ఎకరాల్లో టీటీడీ ఉద్యోగులకు స్థలాలు కేటాయించాలన్నారు.



దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నేత వినుకొండ బాలసుబ్రహ్మణ్యం

తిరుచానూరులో చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్..?

తిరుచానూరు, ఆగస్టు 15: తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వేకువజామున చెడ్డీ గ్యాంగ్ ముఠా ఓ ఇంట్లో చొరబడి చోరీకి పాల్పడిన సంఘటన తీవ్ర సంచలనం రేకెత్తించింది. ఇందుకు సంబంధించి బాధితులు, పోలీసులు తెలిపిన ప్రకారం... తిరుచానూరు గ్రామ పంచాయతీ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న కొత్తపాళెం లేఅవుట్ (ఎంఎస్‌ఎం పెట్రోలు బంకు) సమీపంలో గ్రామ మాజీ సర్పంచ్ నివాసం ఉంటున్నారు. గురువారం వేకువ జామున ముగ్గురు వ్యక్తులు బనియన్‌లు, డ్రాయర్లు ధరించి, మారణాయుధాలు చేతపట్టి ఆయన



ప్రహరీ గోడకున్న గ్రిల్స్ దూకుతున్న దొంగలు

ఇంటి ప్రహరీగోడను దూకి లోనికి ప్రవేశించారు. అక్కడ నుంచి పక్కనే ఉన్న సత్యనారాయణరెడ్డి ఇంటి ఆవరణలోకి దూకారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఒక గదిలో నిద్రిస్తుండగా, దొంగలు చాకచక్యంగా ఇంటి కిటికీ బోల్టులు తొలగించి లోనికి ప్రవేశించారు. మరో గదిలో ఉన్న బీరువాలోని కొంత నగదును చోరీ చేశారు. బట్టలన్నీ చిందరవందరగా పడేశారు. తెల్లవారుజామున కుటుంబ సభ్యులు లేచి చూడగా, కిటికీ గ్రిల్ తొలగించి ఉండటాన్ని గమనించి ఆందోళన చెందారు. పక్కనే ఉన్న బంధువుల ఇంటికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించగా,



ఇంటి ఆవరణలోకి ప్రవేశిస్తున్న దొంగలు

చెడ్డీగ్యాంగ్ ముఠా ఇంట్లోకి వచ్చినట్లు గుర్తించి ఆందోళన చెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు తిరుచానూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు చెడ్డీ గ్యాంగ్‌కు చెందిన వారా లేదా వేరే ముఠానా అనేది దర్యాప్తు చేస్తున్నామని సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



రామచంద్రాపురంలో జెండా ఆవిష్కరిస్తున్న బ్రహ్మానందరెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఎంపీడీవో కార్యాలయంవద్ద ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ డిల్లారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు వెంకటరమణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ చిరంజీవి, మానవ వనరుల కేంద్రం వద్ద ఎంఈవోలు మార్కండేయ నాయుడు, జయవేలు, కమ్మకండ్రిగ ఉన్నత పాఠశాల వద్ద సర్పంచ్ కావ్యా వేణుగోపాల్ నాయుడు, హెచ్ఎం వాగ్దేవి, మండల టీడీపీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, సురభి గోశాల వద్ద ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్‌స్వామి, సొరకాయలపాళెం ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం జయసుధ, సుబ్రహ్మణ్యం నాయుడు జెండా ఎగురవేశారు.

టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో...

మంగళం: కపిలతీర్థం వద్ద గల టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాస్ జెండా ఎగురవేసిన గౌరవ వందనం చేశారు. సీసీఎఫ్ కార్యాలయంలో సీసీఎఫ్ నాగేశ్వరరావు, జిల్లా అటవీశాఖ కార్యాలయంలో జిల్లా అటవీశాఖ అధికారి సతీష్‌రెడ్డి, సబ్ డీఎఫ్‌వో కార్యాలయంలో శ్రీనివాసరావు, ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్‌వో శివకుమార్, ఎస్వీ జూపార్కులో క్యూరేటర్ సెల్వం జెండా ఎగురవేశారు. అదే విధంగా సప్తగిరి పంచాయతీ కాలనీ, తిరుమలనగర్ పంచాయతీల్లో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ నాయకులు గోవిందరాజులు, చంద్ర, జనార్ధన్, రాంజీ, దేవేంద్ర, నాగేంద్ర, రమేష్, విజయ్, సుబ్బుయాదవ్, భాస్కర్‌రెడ్డి, అల్లాబాషా, నారాయణ, కేశవ, చాణిక్య సుబ్బమ్మ, శివశంకర్, గోపాల్‌యాదవ్, రమణ, దేవి తదితరులు పాల్గొన్నారు. తిరుపతిప్రెస్ క్లబ్‌లో జరిగిన వేడుకల్లో కమిటీ సభ్యులతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో...

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ తుమ్మలగుంటలోని కేవీఎస్ స్పోర్ట్స్ పార్కులో ఏర్పాటు చేసిన 133 అడుగుల జాతీయ జెండాని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆవిష్కరించారు. సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి అధ్యక్షతన వేదపాఠశాల విద్యార్థులతో కలసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు.

చంద్రగిరిలో...

చంద్రగిరి: మండలంలో వాడవాడలా స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పులివర్తి నాని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన అమరవీరులను సేవలను కొనియాడారు. తహసీల్దారు శివరామసుబ్బయ్య, ఎంపీడీవో బాలాజీనాయక్, సీఐ రామయ్య, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎ.రంగంపేట సమీపంలో శ్రీవిద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ రామారావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ రాజేష్‌పాటిల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. తొండవాడ పంచాయతీలో హీరా మదర్సాలో ప్రిన్సిపాల్ షేక్ ముబారక్‌జాన్ జెండా వందనం చేశారు. సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎర్రావారిపాలెంలో...

ఎర్రావారిపాలెం: మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, నెరబైలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పరమేశ్వరస్వామి, పోలీస్‌స్టేషన్, ఎంపీడీవీ, విద్యాశాఖ, వెలుగు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థులు తయారుచేసిన వేస్టు మేనేజిమెంట్ లఘు చిత్రానికి జిల్లా స్థాయిలో రెండో బహుమతి కింద కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు లక్ష్మి, హారిక, హిమబిందుతో పాటు ఉపాధ్యారాయురాలు ప్రియవందన ప్రశంసాపత్రం అందుకున్నారు.



టాస్క్‌ఫోర్సు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ శ్రీనివాస్



తుమ్మలగుంటలో ఎగురవేసిన 133 అడుగుల జెండా

200 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన



పాకాల, ఆగస్టు 15: పాకాల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నిత్యానందబాబు, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ నంగా పద్మజరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేష్‌కుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కస్తూరి జాతీయ జెండా ఎగురవేశారు. పాకాల పంచాయతీ ఆధ్వర్యంలో 200 మీటర్ల జాతీయ జెండాతో బాలికల కళాశాల విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు ఎదుట మానవహారం ఏర్పాటుచేసి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత గురించి నినాదాలు చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం వద్ద లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతావిష్కరణ చేశారు. పంచాయతీ కార్యదర్శి మోతీ, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జయరామ నాయుడు, నారాయణరెడ్డి, రామ్మూర్తి, దొరస్వామి నాయుడు, మునిరత్నంరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తులసీరామన్, విజయబాబు, రామయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ యుగంధర్ రెడ్డి

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యుగంధర్ రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు జనార్దన్ రాజు, ఫారెస్టు కార్యాలయంలో రేంజర్ దత్తాత్రేయ, ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎంలు శివకుమార్, మృదులా దేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ నాయక్, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఎన్డీయే పాలనలోనే నిజమైన స్వేచ్ఛా వాయువులు

● ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి, మేయర్ శిరీష, కమిషనర్ మౌర్య తదితరులు

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నగర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కట్టుబడి ఉన్నారని, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే నిజమైన స్వేచ్ఛా వాయువులను ప్రజలు ఆస్వాదిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ మౌర్యలతో కలసి జెండా వందనం చేశారు. టీటీడీ, తుడా, కార్పొరేషన్ నిధులతో తిరుపతిని అభివృద్ధి చేద్దామని మేయర్ అన్నారు. ప్రతి ఉద్యోగి జవాబుదారీతనం, నిజాయితీగా విధులు నిర్వహించాలని సిబ్బందినుద్దేశించి కమిషనర్ చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు ఆర్సీ మునికృష్ణ, నారాయణ,ఆంజనేయులు, అనిల్, నరేంద్ర, రాధా రెడ్డి, రేవతి, కల్పన, శైలజ, శ్రావణి, ఆదిలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, ఏడీసీ చరణ్‌తేజ్‌రెడ్డి, డీసీ అమరయ్య, ఎస్ఈ మోహన్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, డీఈలు విజయకుమార్‌రెడ్డి, మహేష్, రాజు, సంజయ్ కుమార్, నరేంద్ర, శ్రావణి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్‌రెడ్డి, కార్యదర్శి రాధిక, ఆర్వోలు సేతుమాధవ్, కేఎల్ వర్మ, మేనేజర్ చిట్టిబాబు, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.



● మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద..

మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసం వద్ద జెండా ఎగురవేసి, స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు దంపూరి భాస్కర్‌యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, పుష్పావతియాదవ్, కుమారమ్మ, ఆముదాల తులసీరాం, బ్యాంక్ శాంతమ్మ, తిరుమల కేశవులు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

● టీడీపీ పార్లమెంటు కార్యాలయంలో...



తిరుపతి టీడీపీ పార్లమెంటు కార్యాలయంలో అధ్యక్షుడు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జెండా వందనం చేశారు. నాయకులు శ్రీధర్ వర్మ, మన్నెం శ్రీనివాసుల నాయుడు, బీజే కృష్ణయాదవ్, మహేష్‌యాదవ్, కుమారమ్మ, జి.కృష్ణయాదవ్, రవిశంకర్‌యాదవ్, మునిరామయ్య, మనోహరాచారి,శంకర్‌యాదవ్, శాంబోళ హరి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో..

తిరుపతి(వైద్యం), ఆగస్టు 15: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో శ్రీహరి, ఎస్వీ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, రుయా, ప్రసూతి ఆస్పత్రుల్లో సూపరింటెండెంట్‌లు రవిప్రభు, పార్థసారథిరెడ్డిలు, స్విమ్స్‌లో డైరెక్టర్ ఆర్వీకుమార్, శ్రీపద్మావతి చిన్న పిల్లల హృదయాలయలో డైరెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఈఎస్ఐ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ పద్మావతి జాతీయ జెండాను ఎగుర వేశారు.



స్విమ్స్‌లో అవార్డులు అందుకున్న సిబ్బందితో డైరెక్టర్ ఆర్వీకుమార్



ఈఎస్ఐ ఆస్పత్రిలో జెండా ఎగుర వేస్తున్న ఎంఎస్ పద్మావతి



ఎస్వీ వైద్య కళాశాలలో ఫార్మసీ అధికారి మల్లారపు బాలరాజు నాయుడికి ప్రశంసా పత్రం అందచేస్తున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్



తిరుపతిలో 'కమిటీ కుర్రోళ్లు'

తిరుపతి అర్బన్, ఆగస్టు 15: కమిటీ కుర్రోళ్లు సినిమా యూనిట్ గురువారం రాత్రి తిరుపతిలోని ప్రతాప్ థియేటర్‌లో సందడి చేసింది. నిర్మాత కొణిదల నిహారికతోపాటు చిత్ర బృందం రావడంతో అభిమానులు గుమికూడారు. నిహారిక మాట్లాడుతూ.. అందరినీ ఆకట్టుకునేలా సినిమా తీశామన్నారు. కుటుంబ సమేతంగా చూడవచ్చని, తమ సినిమాను ఆదరించాలని కోరారు.

ఆరోగ్య శాఖ మంత్రికి సాదర వీడ్కోలు



తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 15: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు గురువారం మధ్యాహ్నం తిరుపతి రైల్వే స్టేషన్‌లో బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథరెడ్డి సాదరంగా వీడ్కోలు పలికారు. ఆ పార్టీ నాయకులు జె.మధుసూదన్, ఆనందరెడ్డి, భక్తవత్సలం, సుబ్రమణ్యంయాదవ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

భర్త మృతిపై అనుమానంతో ఫిర్యాదు



వెంకటాద్రి మృతదేహం

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 15: తన భర్త మృతిపై అనుమానంతో ఓ వివాహిత అలిపిరి పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. రేణిగుంట మండలం పాంచాలినగర్‌కు చెందిన టైలర్ వెంకటాద్రితో 2001 ఏప్రిల్‌లో నాగమణికి వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు పుట్టారు. కొన్నేళ్లుగా ధనలక్ష్మి అనే మహిళతో వెంకటాద్రి వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం భార్యకు తెలిసి రేణిగుంట స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వారు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా మార్పు రాలేదు. ఆ తర్వాత కూడా భార్యను విడిచిపెట్టి ధనలక్ష్మి ఇంట్లోనే ఉండేవాడు. ఈ క్రమంలో ధనలక్ష్మి తన కుమారుడికి ఫోన్‌చేసి మీ తండ్రి చనిపోయాడని చెప్పారు. వెంటనే నాగణి తన తమ్ముడు, కుమారుడితో కలిసి ధనలక్ష్మి ఇంటి వద్దకు వెళ్లేసరికి వెంకటాద్రి చనిపోయి ఉన్నాడు. తన భర్త మరణంపై అనుమానం ఉందని, విచారించాలని నాగమణి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జమ్మూ-కశ్మీర్ ప్రత్యేక డీజీపీగా నళిన్ ప్రభాత్

- తదుపరి డీజీపీ ఆయనే
- ఆయన ఏపీ కేడర్ అధికారి.. గ్రేహౌండ్స్‌లో విశేష అనుభవం

న్యూఢిల్లీ, ఆగస్టు 15: సమర్థుడైన ఐపీఎస్ అధికారిగా గుర్తింపు పొందిన నళిన్ ప్రభాత్ (55)ను జమ్మూ-కశ్మీర్ ప్రత్యేక పోలీసు డైరెక్టర్ జనరల్‌గా నియమిస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. తక్షణమే ఆ బాధ్యతలను చేపట్టాలని ఆదేశించింది. ప్రస్తుత డీజీపీ ఆర్.ఆర్.స్వయిన్ సెప్టెంబరు 30న పదవీ విరమణ చేసిన వెంటనే ఆయన డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు. 1992 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఆయనను హోం శాఖ కేంద్రపాలిత ప్రాంతాల కేడర్‌కు మూడేళ్ల పాటు డిప్యుటేషన్‌పై పంపించింది. జమ్మూ-కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం కావడంతో ఈ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల సమస్యను ఎదుర్కోవడంలో సమర్థంగా వ్యవహరించారు. గ్రేహౌండ్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్)లో పనిచేశారు. ప్రస్తుతం నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న ఆయనను కాలపరిమితి ముగియకుండానే జమ్మూ-కశ్మీర్‌కు పంపించింది. ఆయనకు మూడు పోలీసు గ్యాలెంటరీ మెడల్స్, పరాక్రమ్ పతకం, ఇతర మెడల్స్ లభించాయి. సవాళ్లను ఎదుర్కోవడంలో ధైర్య సాహసాలను ప్రదర్శించడంతో పాటు అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తారన్న పేరు ఆయనకు ఉంది. ప్రస్తుతం జమ్మూ-కశ్మీర్‌లో ఉగ్రవాదం ప్రబలడంతో దానిని అణచివేతకు నళిన్ ప్రభాత్‌ను కేంద్రం ప్రత్యేకంగా ఎంపిక చేసినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

ఇక ప్రతి నెలా 'కిసాన్ కీ బాత్'

- కేంద్ర వ్యవసాయ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 15: రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించేందుకు ఇకపై ప్రతి నెలా రేడియోలో కిసాన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. గురువారం ఇక్కడ జాతీయ తెగుళ్ల నిఘా వ్యవస్థ (నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం-ఎన్‌పీఎస్ఎస్)ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. కిసాన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా వ్యవసాయ మంత్రి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరిస్తారని తెలిపారు. తగిన అవగాహన లేకపోవడంతో రైతులు ఇష్టం వచ్చినట్టు క్రిమి సంహారక మందులు వాడుతున్నారని, దీనిపై చైతన్యం కలిగించాల్సి ఉందని చెప్పారు. కృషి విజ్ఞాన్ కేంద్రాల నిర్వహణను మరింత మెరుగుపరిచి రైతులకు అందుబాటులోకి తేవాల్సి ఉందని అన్నారు.

ఇజ్రాయెల్‌పై వెనకడుగు వేస్తే 'దైవాగ్రహం' తప్పదు

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమెనెయ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 15: ఇజ్రాయెల్‌పై చర్యలు తీసుకోవడంలో ఇరాన్ వెనకడుగు వేస్తే దైవాగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని ఆ దేశ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమెనెయ్ (86) హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో మిలటరీ, రాజకీయం, ఆర్థికపరంగా రాజీ పడడంగానీ, వెనక్కి తిరిగి రావడంగానీ జరగకూడదని అన్నారు. హమాస్ రాజకీయ విభాగం చీఫ్ ఇస్మాయిల్ హనియెహ్ గత నెలలో టెహ్రాన్‌లో హత్యకు గురయిన దగ్గర నుంచి ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సుప్రీం లీడర్ చేసిన హెచ్చరిక ప్రాధాన్యం సంతరించుకొంది. ఎటువంటి దాడులు చేయకుండా ఇరాన్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఇజ్రాయెల్ చేస్తున్న ప్రయత్నాలను ఆయన 'శత్రువు చేసే మానసిక యుద్ధం'గా అభివర్ణించారు. శత్రువుల బలాన్ని ఎక్కువగా చేసి చూడడం అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రజల మద్దతు పొంది, శత్రువుల సామర్థ్యాలను సక్రమంగా మదింపు చేయలిగితే ఎవరి ఒత్తిళ్లకూ లొంగాల్సిన అవసరం లేదని అన్నారు.

అగ్నిక్షిపణి పితామహుడు రామ్‌నారాయణ్ ఇకలేరు

- బాలిస్టిక్ క్షిపణుల తయారీలో కీలక భూమిక



అల్వాల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అగ్నిక్షిపణి పితామహుడు, డీఆర్‌డీవో మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామ్‌నారాయణ్ అగర్వాల్(84) ఇకలేరు. గురువారం ఆయన హైదరాబాద్‌లో కన్నుమూశారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో జన్మించిన రామ్‌నారాయణ్.. బెంగళూరులోని ఐఐఎస్సీ నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ పూర్తిచేశారు. డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తగా సేవలందించిన ఆయన.. అగ్ని మిసైల్స్‌కు మొదటి ప్రోగ్రామ్ డైరెక్టర్. 1983లో అగ్ని-1ను విజయవంతంగా పరీక్షించారు. అంతా ఆయనను అగర్వాల్ అని కాకుండా.. ముద్దుగా 'అగ్నివాల్' అని పిలిచేవారు. రామ్‌నారాయణ్ బాలిస్టిక్ క్షిపణుల తయారీలో కీలక పాత్ర పోషించారు. రామ్‌నారాయణ్ సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్‌తో సత్కరించింది. ఆయన హైదరాబాద్‌లోని అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ల్యాబొరేటరీ(ఏఎస్ఎల్)కు వ్యవస్థాపక డైరెక్టర్‌గా సేవలందించారు. 2005లో డీఆర్‌డీవో నుంచి రిటైర్ అయ్యారు. రామ్‌నారాయణ్ మృతి పట్ల సీనియర్ సైంటిస్టులు, అధికారులు, డీఆర్‌డీవో మాజీ శాస్త్రవేత్తలు సంతాపం తెలిపారు. డీఆర్‌డీవో మాజీ చీఫ్ సతీశ్‌రెడ్డి రామ్‌నారాయణ్ మరణంతో దేశం ఓ లెజెండ్‌ను కోల్పోయిందని అన్నారు.

ఒడిశాలో ఒక రోజు రుతుకాల సెలవు

- ప్రయివేటు ఉద్యోగినిలకూ వర్తింపు: ఉప ముఖ్యమంత్రి వెల్లడి

భువనేశ్వర్, ఆగస్టు 15: ఒడిశాలో మహిళా ఉద్యోగులకు ఒక రోజు వేతనం కూడిన రుతు క్రమ సెలవు ఇవ్వనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లోని ఉద్యోగినిలకు కూడా వర్తిస్తుంది. అయితే ఇది కేవలం ఐచ్ఛికం మాత్రమేనని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని మహిళా, శిశు సంక్షేమ శాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి ప్రవతి పరిడా వెల్లడించారు. గురువారం కటక్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఈ విషయాన్ని ప్రకటించారు. రుతు క్రమంలోని మొదటి రోజుగానీ, రెండో రోజుగానీ ఈ సెలవు తీసుకోవచ్చని తెలిపారు.

మణిపూర్‌ను సందర్శించండి

- ప్రధానికి మరోసారి విజ్ఞప్తి చేసిన రాహుల్

న్యూఢిల్లీ, ఆగస్టు 15: అల్లర్లతో అతలాకుతలమవుతున్న మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని మోదీకి విపక్షనేత రాహుల్ గాంధీ మరోమారు విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఢిల్లీలో నివసిస్తున్న మణిపూర్ రాష్ట్ర వాసులు కొందరు గురువారం రాహుల్‌తో భేటీ అయ్యారు. ఘర్షణల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను ఆయనకు వివరించారు. కుటుంబ సభ్యులకు దూరమై శారీరకంగా, మానసికంగా పడుతున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సమావేశం వివరాలను రాహుల్ గాంధీ ఎక్స్ ద్వారా వెల్లడించారు. భద్రత లేదన్న కారణంతో ఫొటోలు తీసుకోవడానికి కూడా భయపడుతున్నారని తెలిపారు. నిరంతరం వారు భయంతో బతుకుతున్నారని, ఈ వాస్తవాన్ని గమనించాల్సి ఉందని కోరారు. అందరూ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొంటున్న సమయంలో మణిపూర్‌వాసులకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఇప్పటికైనా మణిపూర్‌ను సందర్శించి సమస్యను పరిష్కరించాలని ప్రధానిని కోరారు.

పాలస్తీనా జెండా ఆవిష్కరణకు యత్నం

- అడ్డుకున్న తుమకూరు పోలీసులు



పాలస్తీనా జెండాతో యువకులు

బెంగళూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా కుణిగల్ పట్టణంలో జాతీయ జెండాకు బదులుగా పాలస్తీనా జెండాను ఆవిష్కరించేందుకు అల్లరి మూకలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కుణిగల్ జేకేబీఎంఎస్ పాఠశాల మైదానంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు సాగుతున్న సందర్భంలోనే పాలస్తీనా జెండాతో కొందరు యువకులు అక్కడికి చేరుకున్నారు. స్థానికులు గమనించి పాలస్తీనా జెండాను ఎలా ఆవిష్కరిస్తారని ప్రశ్నించారు. దీంతో యువకులు, స్థానికులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంతలో బజరంగదళ్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని వారిని తరిమివేసే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చేసరికి దుండగులు వెళ్లిపోయారు. ఈ ఘటనపై కుణిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. జెండాతో వచ్చిన యువకుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఫొటోలు, వీడియోల ఆధారంగా అందరినీ గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

'చెత్తతో సంపద'పై సర్కార్ దృష్టి



- గ్రామాల్లో ఆదాయవనరుల పెంపునకు ప్రణాళికలు
- డిప్యూటీ సీఎం పవన్ చొరవతో కార్యాచరణ
- 10వేల ఘన వ్యర్థాల షెడ్లు వినియోగంలోకి
- తడి, పొడి చెత్త వేరుచేసి వర్మీకంపోస్టు తయారీ
- వర్మీకి రైతులే వినియోగదారులు
- స్వయం సమృద్ధి దిశగా పంచాయతీలు!
- ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

> గ్రామాల్లో చెత్తను సంపదగా మార్చాలి.. పంచాయతీలను స్వయం సమృద్ధి దిశగా మళ్లించాలి.. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ప్రతిరోజూ చెత్త సేకరణ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు ఆ చెత్తను ప్రాసెస్ చేయడం ద్వారా పంచాయతీలను ఆర్థికంగా పరిపుష్టి చేయాలి.. ఆయా సర్పంచులు నిధుల కోసం ప్రభుత్వాన్ని యాచించే పరిస్థితి రాకూడదు చూడాలి.. ఇదీ కూటమి ప్రభుత్వ మహత్తర లక్ష్యం!.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఈమేరకు పంచాయతీరాజ్‌శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే పిఠాపురంలో తగిన కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఈ దిశగా ప్రభుత్వ చర్యలు ఫలిస్తే పంచాయతీలు స్వయం సమృద్ధి దిశగా దూసుకుపోతుందనడంలో ఏ మాత్రం సందేహంలేదు! గతంలో ఈ ప్రయోగాలు విఫలమైనా... సెలబ్రిటీ అయిన పవన్ కల్యాణ్ పిలుపుతో గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ ఉద్యమంలా ఈ పథకం సఫలీకృతమవుతుందని భావిస్తున్నారు.

పర్యావరణపై పరిరక్షణపై విపరీతమైన ఆసక్తి ఉన్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. చెత్తతో సంపద అంశానికి ఆకర్షితుడయ్యారు. తమిళనాడుకు చెందిన నిపుణుడు శ్రీనివాసన్‌ను మళ్లీ చెత్తతో సంపద తయారీకి సంబంధించి కన్సల్టెంట్‌గా నియమించి గ్రామ పంచాయతీల్లో ఈ ప్రయోగాన్ని మళ్లీ మరోసారి అమలు చేయాలని భావించారు. ఇందులో భాగంగా ముందుగా ఆయన తన నియోజకవర్గం పిఠాపురంలో పైలట్ ప్రాజెక్టు ప్రారంభించారు. చెత్త సేకరణ ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంచడమే కాకుండా పంచాయతీలకు ఆదాయ వనరుగా మార్చడం వల్ల గ్రామసీమల ముఖచిత్రమే మార్చవచ్చన్న యోచనలో ఉన్నారు. ఇక ఈ ప్రాజెక్టు సక్సెస్‌కు సమర్థుడైన అధికారి కోసం అన్వేషించారు. కేరళలో పనిచేసే తెలుగు ఐఏఎస్ కృష్ణతేజను ఏరికోరి పంచాయతీరాజ్ కమిషనర్‌గా తెచ్చుకున్నారు. ప్రస్తుతం కృష్ణతేజ కేరళలో పంచాయతీలు బలోపేతం కావడానికి, మన రాష్ట్రంలో బలహీనంగా ఉండటానికి కారణాలను అధ్యయనం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో చెత్తను అంత తేలికగా తీసుకోరాదని, దాని సంపదగా మలుచుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాలు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంటాయని చెప్తున్నారు. స్వచ్ఛభారత్ పుణ్యమా అని గ్రామాల్లో ఇప్పటికే గ్రీన్ అంబాసిడర్లను నియమించారు. ఉపాధి హామీ పథకం నిధులతో ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్లు నిర్మించారు. రాష్ట్ర వ్యాప్తగా సుమారు 10 వేలకు పైగా షెడ్లు ఉన్నాయి. గ్రామ సచివాలయాల ద్వారా సచివాలయ కార్యదర్శులను నియమించి ఉన్నారు. అన్నీ ఉన్నా.. సరైన ప్రణాళికలతో పనిచేయకపోవడం వల్ల గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయని అధికారులు గుర్తించారు.

అన్ని వర్గాల అభిప్రాయాలతో...

పవన్ కల్యాణ్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల నుంచి అన్ని వర్గాలతోనూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించి గ్రామాభివృద్ధికి ఏయే చర్యలు తీసుకోవాలో వారి నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తున్నారు. వారి సమస్యలను ప్రతి ఒక్కటీ నోట్ చేసుకుని ఏం చేస్తే గ్రామీణులకు మేలు చేయగలమో యోచించి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు జరుపుకోవాలంటే రూ.100లు, రూ.200ల కంటే ఎక్కువగా ఖర్చు చేసుకునే వెసులుబాటు ఉండేది కాదు. సర్పంచ్‌లతో సమావేశమైన తర్వాత ఈ విషయాలు తెలుసుకున్న వెంటనే ఆ మేరకు నిర్ణయం తీసుకోగలిగారు. పంచాయతీరాజ్‌కు సంబంధించి అన్ని విభాగాల ఉద్యోగులతో కూడా సమావేశమవుతున్నారు. వారి సాధకబాధకలు అడిగి తెలుసుకుంటున్నారు. ఏం చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాలను కూడా స్వీకరిస్తున్నారు. సర్పంచ్‌లతో మాట్లాడటం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వీర్యంగా ఉన్న ఘన వ్యర్థాల షెడ్ల ప్రస్తావన వచ్చింది. వాటిని వినియోగంలోకి పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న సుమారు 10 వేల ఘన వ్యర్థాల షెడ్‌లను వినియోగంలోకి తెచ్చి వర్మీకంపోస్టు తయారుచేసి రైతులకు విక్రయించడం ద్వారా చెత్త సమస్య లేకుండా పోవడమే కాకుండా పంచాయతీలకు ఆదాయం గడించేలా చేయవచ్చని భావిస్తున్నారు.

డేటా సేకరణతో శ్రీకారం

ప్లాస్టిక్ కవర్ల వినియోగం ఎక్కువగా కనిపిస్తుండటం, చెత్త ఎక్కడ పడితే అక్కడే పడేయడం వల్ల గ్రామాల్లో ఏయే జబ్బులు వస్తున్నాయో? డేటా సేకరించి ఆ మేరకు అప్రమత్తం చేయనున్నారు. ఈ ప్రక్రియ ప్రారంభించే ముందుగా సర్వే నిర్వహించనున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించి ఎవరింట్లో ఎంత చెత్త వస్తుంది, ఆయా గ్రామాల్లో మొత్తం ఎంత చెత్త వస్తుంది?, ఆయా చెత్తలను వేరుచేయడం ద్వారా ఘన వ్యర్థాలకు సంబంధించిన చెత్త ఏ మేరకు వస్తుందనే దానిపై డేటా సేకరిస్తారు. అందుకు అనుగుణంగా చెత్త సేకరణ చేపట్టి ఘన వ్యర్థాల షెడ్లలో ఈ ప్రక్రియ ప్రారంభిస్తారు. తయరైన వర్మీ కంపోస్టు ఎలా మార్కెట్ చేయాలనేదానిపైనా కసరత్తు చేస్తారు.

తడి, పొడి చెత్తలు వేరుచేసి వర్మీ తయారీ

గ్రామాల్లో తడిచెత్త రకాలుగా పశువుల పేడ, మిగిలిన అన్నంకూరలు, మిగిలిన పోయిన మాంస పదార్థాలు, అన్నం తిన్న తర్వాత మిగిలిన వ్యర్థాలు, పువ్వులు, కొబ్బరిపీచులు, కూరగాయల తొక్కలు, పనికిరాని చీపుర్లు, కాచిన టీ, కాఫీ పొడి, వంటగదిలో ఉత్పత్తయ్యే వ్యర్థ పదార్థాలు, పెరటి నుంచి, పంట నుంచి వచ్చే ఆకులు, మొక్కలు, పండ్లతొక్కలు, పచ్చగడ్డి, ఎండుగడ్డి, అన్ని రకాల చనిపోయిన చిన్న కీటకాలు, పురుగులుగా గుర్తిస్తున్నారు. పొడి చెత్తగా చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సంచులు, కవర్లు, గాజుసీసాలు, పనికిరాని గుడ్డముక్కలు, చెప్పులు, బ్యాగులు, వాటర్, కూల్ డ్రింక్స్ బాటిల్స్, సబ్బు, షాంపూ, గుట్కా, బిస్కెట్, పాల కవర్లు, పాడైన బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వస్తువులు, పనికిరాని నోటు పుస్తకాలు, అట్టలు, అట్టపెట్టెలు, థర్మాకోల్ వస్తువులు, బల్బులు, ట్యూబులు, ట్యాబ్లెట్ కవర్లు, టూత్‌పేస్ట్, పౌడర్, ఆయిల్ డబ్బాలు, ఇనుప, స్టీలు వస్తువులు, కోడిగుడ్డు పెంకులు, వెంట్రుకలు, ఎముకలు, అన్ని రకాల ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను గుర్తించారు. ఈ విధంగా వేరుచేసిన తడి చెత్తను వానపాముల సాయంతో వర్మీ కంపోస్టు తయారుచేస్తారు.

కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు...

ఇప్పటికే పిఠాపురం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన పంచాయతీరాజ్‌శాఖ ఘన వ్యర్థాల షెడ్లు వినియోగంలోకి తెచ్చేందుకు అవసరమైన అన్ని ప్రణాళికలు రూపొందిస్తోంది. పంచాయతీరాజ్‌శాఖలోని అన్ని విభాగాలను అప్రమత్తం చేసి దీనిని ఒక ఉద్యమంలా చేపట్టాలని నిర్ణయించారు. గ్రీన్ అంబాసిడర్లను ఉపయోగించుకుని వారికి ప్రతి నెలా జీతం అందేలా చేయనున్నారు. గ్రామాల్లో ఈ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన తీసుకురావాలని భావిస్తున్నారు. గ్రామాల్లో స్వయం సహాయ సంఘాలను కూడా వాటి కోసం వినియోగించుకోవడంతో పాటు గ్రామాల్లో అన్ని సంఘాల సహకారం తీసుకోవాలని భావిస్తున్నారు.

అసోంలో బాంబుల కలకలం

- 24 చోట్ల బాంబులు అమర్చినట్టు ఉల్ఫా (ఐ) ప్రకటన
- సాంకేతిక వైఫల్యంతో పేలనివైనం

గువాహటి, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అసోంవ్యాప్తంగా వరుస బాంబు పేలుళ్లకు నిషేధిత ఉగ్రవాద సంస్థ యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోమ్ (ఇండిపెండెంట్) చేసిన ప్రయత్నం ఫలించలేదు. 24 చోట్ల బాంబులను అమర్చినట్టు ఉల్ఫా (ఐ) గురువారం చేసిన ప్రకటన కలకలం రేపింది. అయితే సాంకేతిక వైఫల్యం కారణంగా ఈ బాంబులు పేలలేదని మీడియా సంస్థలకు ఈమెయిల్ ద్వారా సమాచారమిచ్చింది. గురువారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ బాంబుపేలుళ్లు జరగాల్సి ఉందని పేర్కొంది. అయితే ఈ ప్రణాళిక అమల్లో విఫలమైనట్టు తెలిపింది. ఈ నేపథ్యంలో పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేయడంలో ప్రజలు సహకరించాలని కోరింది. 19 బాంబులను అమర్చిన ప్రదేశాల చిత్రాలను వెల్లడించిన ఉల్ఫా..మిగతా ఐదు ప్రదేశాల వివరాలను మాత్రం తెలియజేయలేదు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సీఎం హిమంత బిశ్వ శర్మ ప్రసంగం పూర్తయిన నిమిషాల్లోనే ఈమెయిల్‌ను ఉల్ఫా పంపింది. బాంబులు అమర్చినట్టు ప్రకటించడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఆ ప్రదేశాల్లో తనిఖీల కోసం బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్స్, ఆర్మీ సహా ఇతర కేంద్ర భద్రతా బలగాలను పంపారు. ఎనిమిది ప్రదేశాల్లో బాంబులాంటి పదార్థాలను వెలికితీసినట్టు అధికారులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా హైఅలర్ట్‌ను ప్రకటించారు. అయితే బాంబులు ఏర్పాటు చేసినట్టు ఉల్ఫా (ఐ)నే స్వయంగా సమాచారమిచ్చే వరకు ఇంటెలిజెన్స్ విభాగానికి ఎలాంటి ఉప్పందకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.

జెండా ఎగురవేసి... గుండెపోటుతో కుప్పకూలి

- తెలంగాణలో వైద్య విద్యార్థి మృతి
- నల్లగొండ జిల్లా దేవరకొండలో విషాదం

దేవరకొండ, ఆగస్టు 15: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇంటిపై జెండా ఎగురవేసిన ఓ వైద్య విద్యార్థి ఐదు నిమిషాల్లోనే గుండెపోటుతో మృతిచెందాడు. అప్పటిదాకా తమతో ఉన్న కుమారుడు కళ్లముందే మరణించడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటన నల్లగొండ జిల్లాలో బుధవారం జరిగింది. దేవరకొండకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు నక్క వెంకటేశ్, సత్తెమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు నక్క అఖిలేశ్‌యాదవ్(24) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. రెండు రోజుల కిందట అఖిలేశ్ ఇంటికి వచ్చాడు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం తమ ఇంటిపై తండ్రితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశాడు. ఐదు నిమిషాల అనంతరం గుండెలో నొప్పి వస్తోందని తండ్రికి చెప్పాడు. వెంటనే అఖిలేశ్‌ను ఆసుపత్రికి తరలించేలోగానే మృతి చెందాడు. అఖిలేశ్ మృతదేహానికి గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

పరువు పోతోంది

- వారి తప్పులు.. వీరికి తిప్పలు
- జగన్ హయాంలో కేంద్ర స్కీమ్‌ల్లో గోల్‌మాల్‌పై 'కూటమి' అధికారులను నిలదీస్తున్న కేంద్రం
- ఆయా శాఖలకు కొత్త కావడంతో ఇబ్బంది
- 'ఉపాధి'లో దొంగ మస్టర్ల నుంచి, జలజీవన్ మిషన్, పంచాయతీలకు నిధులవరకు ప్రశ్నల పరంపర
- ఢిల్లీలో జరిగే సమీక్షల్లో ఏది అడిగినా మౌనమే..

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో ఢిల్లీలో రాష్ట్రం పరువు పోతోంది. రాష్ట్రంలో కేంద్ర పథకాల అమలులో ఆయా శాఖలకు చెందిన అప్పటి రాష్ట్ర అధికారులు వ్యవహరించిన తీరు ఇప్పుడు కొత్త అధికారులకు ఇబ్బందిగా మారింది. అప్పట్లో జగన్ చెప్పినట్లు చేసిన ఐఏఎస్ అధికారులు ఇప్పుడు ఆ శాఖల నుంచి మారిపోయారు. కొత్తగా వచ్చిన అధికారులకు ఆయా శాఖల్లో గత ఐదేళ్లలో జరిగిన నిర్వాకాలు తెలియవు. దీంతో ఢిల్లీలో అధికారులు వేసే ప్రశ్నలకు వారంతా కంగుతింటున్నారు. కొంతమంది అధికారులైతే సమీక్ష సమావేశమంతా మౌనంగా కూర్చొని వింటున్నారే తప్ప ఒక్కప్రశ్నకు కూడా సమధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. కొన్ని శాఖలకు సంబంధించి అయితే, రాష్ట్ర అధికారులు గత ఐదేరళ్లు ఢిల్లీ సమావేశాలకు డుమ్మా కొట్టారు. వారి స్థానాల్లోకి కొత్తగా వచ్చిన అధికారులకు ఇప్పుడు ఢిల్లీలో నెగ్గుకురావడం ఇబ్బందికరంగా మారింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు, గిరిజన సంక్షేమశాఖ, సామాజిక న్యాయం, సాధికారత, తాగునీటి సరఫరా మంత్రిత్వ శాఖల్లో ఇప్పుడిదే పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు.. గ్రామీణాభివృద్ధిశాఖకు సంబంధించి ఇటీవల ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక చేపట్టిన పాలనా ప్రక్షాళనలో భాగంగా ఈ శాఖలో అనేక మార్పులు చేపట్టారు. కొత్త అధికారులను ఇక్కడ నియమించారు. 'మీ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ విచ్చలవిడిగా దుర్వినియోగం చేశారు' అంటూ కేంద్ర అధికారులు నిలదీశారు. దీంతో ఏం సమాధానాలు చెప్పాలో వారికి అర్థం కాలేదు. అప్పట్లో మన రాష్ట్రానికి చెందిన ఉపాధి అధికారి కొన్ని జిల్లాల్లో మెటీరియల్ కాంపోనెంట్ పనులు విపరీతంగా మంజూరుచేశారని కేంద్ర అధికారులు ఆక్షేపించారు. కొన్ని జిల్లాల్లో లేబర్ కాంపోనెంట్‌కు అనుగుణంగా కాకుండా అధికంగా ఆ అధికారి పనులు చేయించారని తప్పుబట్టారు. ఇలా.. సమీక్ష సమావేశం జరిగినంతసేపు కేంద్ర అధికారులు ప్రశ్నలు వేస్తూనే ఉండగా, ఎలా స్పందించాలో తెలియక మన అధికారులు ఇబ్బంది పడ్డారు. నిజానికి, ఉపాధి హామీ పథకంలో ఒకప్పుడు మన రాష్ట్రం ఒక వెలుగు వెలిగింది. ఏ వినూత్న కార్యక్రమాలను ఈ పథకం కింద చేపట్టినా అవి ఏపీలోనే ప్రారంభమయ్యేవి. మన రాష్ట్రంలోనే మొదట ఉపాధి హామీ పథకానికి సంబంధించి సాఫ్ట్‌వేర్ రూపకల్పన చేశారు. అనంతరం దీని ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సొంత సాంకేతిక వ్యవస్థను ఏర్పాటుచేసింది. అప్పట్లో మన రాష్ట్ర అధికారులకు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయంలో పరపతి, పలుకుబడి ఉండేవి. వైసీపీ సర్కార్ వచ్చిన తర్వాత అవన్నీ తెరమరుగయ్యాయి. కూలీలతో పనులు చేయించకుండా దొంగ మస్టర్లు వేయించి అధిక వేతనాలు డ్రా చేయడం, అనుమతి లేని జగనన్న లేఅవుట్ల చదును పనులు, సచివాలయ భవనాల నిర్మాణాల పనులు చేపట్టడంవంటి చిల్లర పనులతో కేంద్రం ఎదుట రాష్ట్రం ప్రతిష్ఠను దిగజార్చింది.

> **ఇదేం జంఝాటం?**
>
> గత జగన్ ప్రభుత్వం నిర్వాకంతో 'జల్‌జీవన్ మిషన్' కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. కేంద్రం ఇచ్చిన నిధులను వేరే అవసరాలకు వాడుకోవడం, పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులివ్వకపోవడం, రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వంలో జల్‌జీవన్‌మిషన్ అధికారులుగా పనిచేస్తున్న వారు ఇటీవల ఢిల్లీకి వెళ్లారు. ఈ పథకం అమలు అస్తవ్యస్తంగా ఉన్నదంటూ కేంద్ర అధికారులు నిలదీస్తుంటే, మన అధికారులకు తలలు పట్టుకుని కూర్చున్నారు.

యూసీలేవీ.. ఆ నిధులు వాడలేదేం?

పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ఆ శాఖ అధికారులు గతంలో కేంద్ర అధికారుల ముందు తలెత్తుకోలేని పరిస్థితి ఉండేది. కొత్తగా వచ్చిన అధికారులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిందని, ఇక నుంచి అలా జరగదని కేంద్ర అధికారులను ఒప్పించేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఇక కేంద్ర గిరిజన శాఖ ఇచ్చిన నిధులకు యూసీలు కూడా సమర్పించని పరిస్థితి! ఈ కారణంగా పలు దఫాలు నిధులు ఆగిపోయాయి. మనఅధికారులు ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా కేంద్ర అధికారులు యూసీల ప్రస్తావన తెస్తుండటంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి! మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖల్లో కేంద్రం అప్పట్లో అమృత్ మిషన్ ద్వారా ఇచ్చిన నిధులను జగన్ ప్రభుత్వం ఖర్చు చేయలేదు. దీనిపైనా ఢిల్లీలో కురుస్తున్న ప్రశ్నలవర్షంతో మన అధికారులు ఇబ్బంది పడుతున్నారు.



విధానసౌధ ఎదుట దగ్ధమవుతున్న ద్విచక్రవాహనం

తల్లిని పోలీసులు తిట్టారని... విధానసౌధ ఎదుట వాహనానికి నిప్పు

బెంగళూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బెంగళూరు విధానసౌధ ముందుకు ద్విచక్రవాహనంతో బుధవారం వచ్చిన ఓ యువకుడు.. ఒక్కసారిగా తన వాహనానికి నిప్పుపెట్టాడు. చిత్రదుర్గ జిల్లా చెళ్లకెరకు చెందిన పృథ్వీరాజ్ ట్రెక్కింగ్ వెళుతుంటాడు. ఇటీవల ట్రెక్కింగ్‌కు వెళ్లిన సందర్భంలో తప్పిపోవడంతో అతడి తల్లి పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదును స్వీకరించకపోగా, తనను తీవ్రంగా దూషించినట్టు ట్రెక్కింగ్ నుంచి వచ్చిన పృథ్వీకి తల్లి చెప్పారు. దీంతో మొబైల్ వీడియో చేసుకుంటూనే తల్లిని వెంటబెట్టుకుని పృథ్వీ పోలీసుస్టేషన్‌కు వెళ్లాడు. తాను కనిపించలేదని తన తల్లి ఫిర్యాదు చేస్తే ఎందుకు తీసుకోలేదని పోలీసులను ప్రశ్నించాడు. దీంతో పోలీసులు ఆగ్రహంతో మొబైల్ లాక్కొని కూర్చోబెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ఆ తర్వాత సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. అనంతరం పలు వీడియోలను పృథ్వీ పోస్టు చేశాడు. తన తల్లిని అవమానించి పోలీసులు దూషించారని, తనకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఉగ్రవాదిని అవుతానని ఓ వీడియోలో చెప్పుకున్నాడు. తాను ఎలక్ట్రికల్ ఇంజనీర్‌నని, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, మెట్రోలో 9 ఏళ్లు పనిచేశానని, బాంబులతో పేల్చివేస్తానని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మరో వీడియోలో విధానసౌధను పేల్చివేస్తానని చెప్పుకున్నాడు. ఇంతలోనే బుధవారం ఒక్కసారిగా విధానసౌధ ముందుకు వచ్చి ద్విచక్రవాహనానికి నిప్పుపెట్టాడు. కాసేపటికే వాహనం పూర్తిగా కాలిపోయింది. విధానసౌధ పోలీసులు రంగంలోకి దిగి పృథ్వీని అదుపులోకి తీసుకున్నారు.

గగన తలంలో రెండు 'రఫేల్' యుద్ధ విమానాల ఢీ

- ఫ్రాన్స్‌లో ఘటన.. ఇద్దరి గల్లంతు

కొలంబే లెస్ బెల్లీస్ (ఫ్రాన్స్), ఆగస్టు 15: ఫ్రాన్స్ గగన తలంలో రెండు రఫేల్ సూపర్ సోనిక్ యుద్ధ విమానాలు ఢీకొన్నాయి. అరుదైన ఈ దుర్ఘటనలో ఇద్దరు గల్లంతయ్యారు. ఈశాన్య ఫ్రాన్స్‌లోని కొలంబే లెస్ బెల్లీస్ పట్టణం వద్ద బుధవారం ఈ సంఘటన జరిగింది. ఆ రెండు విమానాలు సెయింట్ డిజియర్ ఎయిర్ బేస్ నుంచి బయలుదేరాయి. ప్రమాదం జరిగిన అనంతరం ఒక విమానం పైలట్ సురక్షితంగా బయటపడగా, మరో విమానంలోని శిక్షకుడు, విద్యార్థి గల్లంతయ్యారు. వారి కోసం గాలిస్తున్నట్టు రక్షణ మంత్రి సెబాస్టియన్ లెకొర్ను తెలిపారు. ఈ ప్రమాదానికిగల కారణాలు తెలియరాలేదు.

రాహుల్‌కు ఐదో వరుసలో సీటు

- వేడుకల్లో ప్రతిపక్ష నేతను గౌరవించరా?: కాంగ్రెస్ ఆక్షేపణ
- ఒలింపిక్స్ విజేతలకు మొదటి వరుస కేటాయించినందునే: రక్షణశాఖ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 15: స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఐదో వరుసలో సీటు కేటాయించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలపై ప్రధాని మోదీకి గౌరవం లేదని దీన్నిబట్టి అర్థమవుతుందని కాంగ్రెస్ మండిపడింది. కుచించుకుపోయిన మనస్తత్వం కలిగిన వ్యక్తుల నుంచి పెద్ద పెద్ద విషయాలను ఆశించడం వృథా అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేతకు కేబినెట్ మంత్రి హోదా ఉంటుందని ఆ స్థానంలో ఉన్నవారికి మొదటి వరుసలో సీటు కేటాయించాలని, రాహుల్ ఒక్కరికే కాదని, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు కూడా ఐదో వరుసలోనే సీటు కేటాయించారని సుప్రియా మండిపడ్డారు. ఇక, పారిస్ ఒలింపిక్స్ పతాక విజేతలను గౌరవించుకోవడం కోసమే వారికి మొదటి వరుసలో సీట్లు కేటాయించామంటూ రక్షణ శాఖ విడుదల చేసిన ప్రకటన అర్థం లేనిదని ఆమె ధ్వజమెత్తారు. అలాంటప్పుడు కేంద్ర మంత్రులు అమిత్ షా, నడ్డా, జైశంకర్, నిర్మలా సీతారామన్‌లకు మొదటి వరుసలో సీట్లు ఎలా కేటాయించారని కాంగ్రెస్ నేత ప్రశ్నించారు.

పదేళ్ల తర్వాత వేడుకలకు విపక్ష నేత!

దశాబ్దం తర్వాత ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. పదేళ్లుగా లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఎవరికీ ఇవ్వని విషయం తెలిసిందే. ఇక, రాహుల్ గాంధీకి ఐదో వరుసలో సీటు కేటాయించారన్న విమర్శల నేపథ్యంలో రెండో వరుసలో రాహుల్ కూర్చున్న వీడియోలు బయటకు వచ్చాయి.

రాష్ట్రపతి ప్రసంగంలో నెహ్రూ పేరు లేదేం?

ఇక, స్వేచ్ఛ అనేది ఒక పదం మాత్రమే కాదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలతో కూడిన అతిపెద్ద



రక్షణ కవచమని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశంలో రాహుల్ పేర్కొన్నారు. ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న రాహుల్ ఆ తర్వాత ఏఐసీసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఇక, రాష్ట్రపతి ప్రసంగంలో మాజీ ప్రధాని నెహ్రూ పేరు కూడా ప్రస్తావించకపోవడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. చరిత్ర నుంచి దేశ మొదటి ప్రధాని పేరును చెరిపేయడమే లక్ష్యంగా సాగుతున్న కార్యక్రమంలో భాగమే ఇదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు.